విలేకరులు కావలెను
పెన్ సత్తా తెలుగు దినపత్రిక
ఆంధ్రప్రదేశ్ అన్ని జిల్లా లకి పెన్ సత్తా దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇంచార్జ్ లు, మండల రిపోర్టర్లు కావలెను. వార్తలు పెట్టే వారికే ప్రాధాన్యత.
ఫోన్ నెం : 9885315759

RNI:APTEL/2023/87729

# పెన్ సత్తా

ప్రశ్నించడం అందరి హక్కు...

PEN SATTA Telugu Daily



సంపుటి : 4 సంచిక :136 ఎడిటర్ : చింతమనేని అనిల్ కుమార్ ఆదివారం 4 అక్టోబర్ 2026 పేజీలు : 08 వెల : 03

Published from Vishakapatnam Circulated by Vijayawada, Ongole, Chittoor, Kadapa, Tirupati. Nandyal, Hyderabad, Ananthapur, Kurnool

## వాయుసేనకు ప్రతి ఏటా 36- 40 విమానాలు అవసరం



- ఫైటర్ స్క్వాడ్రన్ల సంఖ్య తగ్గిపోవడంపై ఐఏఎఫ్ చీఫ్ ఏపీ సింగ్ ఆందోళన
- దేశ సైనిక బలం విషయంలో వాయుసేన చాలా కీలకమని వెల్లడి
- ఏఐ ద్వారా ఎయిర్‌ఫోర్స్‌ను బలోపేతం చేస్తామని ప్రకటన
- "అడ్వాన్స్‌డ్ మీడియం కంబాట్ ఎయిర్‌క్రాఫ్ట్ ఐదో తరం ఫైటర్ ప్రోగ్రామ్‌లో జాప్యం జరిగితే మనం ఇతర ప్రత్యామ్నాయాలకు మళ్లాల్సి ఉంటుంది.

# క్వాంటం వ్యాలీగా అమరావతి



- క్యూ-శివ, అమరావతి డిక్లరేషన్..
- పాన్ ఐఐటీ సమ్మిట్ లో కీలక ఘట్టాలను ఆవిష్కరించిన చంద్రబాబు
- డీప్‌టెక్ స్టార్టప్‌ల కోసం రూ.500 కోట్ల వెంచర్ ఫండ్ ఏర్పాటు
- అమరావతిలో శాశ్వత పాన్ ఐఐటీ కౌన్సిల్ ఏర్పాటుకు నిర్ణయం
- వచ్చే ఫిబ్రవరి నుంచి అమరావతిలో క్వాంటం కంప్యూటర్ ఆపరేషన్స్
- క్వాంటం వ్యాలీగా అమరావతిని తీర్చిదిద్దుతామన్న సీఎం చంద్రబాబు

**అమరావతి**

ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు సాంకేతిక ప్రగతికి, పెట్టుబడులకు కేంద్రంగా నిలవనుందనడానికి విజయవాడలో జరిగిన పాన్ ఐఐటీ అమరావతి సమ్మిట్ 2026 నిలువుటద్దం పట్టింది. ఈ సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో రాష్ట్ర అభివృద్ధికి సంబంధించి పలు కీలక ఘట్టాలు ఆవిష్కృతమయ్యాయి. డీప్‌టెక్నాలజీ అభివృద్ధికి ఊతమిచ్చేలా రూ.500 కోట్ల వెంచర్ ఫండ్ ఏర్పాటు చేస్తూ చారిత్రక 'అమరావతి డిక్లరేషన్' విడుదల చేయడంతో పాటు, "మేకిన్ అమరావతి" సంకల్పంతో వివరాలు 2లో..

## ఏపీ అన్ని రంగాల్లో అగ్రగామిగా ఉండాలనే విజన్‌తో ముందుకెళ్తున్నాం



- ఏ రంగంలోనైనా ఆంధ్రప్రదేశ్ నెంబర్ వన్‌గా ఉండాలనే లక్ష్యంతో తమ ప్రభుత్వం పని చేస్తోంది
- 23 క్లస్టర్స్‌లో అభివృద్ధి చెందిన దేశాలుగా అవతరించడానికి అమెరికా, యూరప్‌లకు వందేళ్లు పట్టింది
- దుబాయ్ 30 ఏళ్లు, సింగపూర్ 25 ఏళ్లలో అభివృద్ధి సాధించాయి
- వచ్చే పదేళ్లలో భారత్ కూడా ఆ స్థాయికి చేరుకుంటుంది
- ఐటీ శాఖ మంత్రి లోకేశ్



## అంతా బాగుందనుకుంటే ప్రమాదమే..

- రానున్న ఆర్థిక సవాళ్లపై ఆర్‌బీఐ గవర్నర్ వార్నింగ్
- ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై ఒత్తిడి పెరుగుతోందన్న ఆర్‌బీఐ గవర్నర్
- ఆర్థిక ముప్పులపై ఎప్పుడూ అప్రమత్తంగా ఉండాలన్న మల్హోత్రా
- ప్రపంచ దేశాల మధ్య విభేదాలు పెరుగుతున్నాయని వెల్లడి
- వాణిజ్య ఆంక్షలు, సరఫరా సమస్యలు ప్రభావం చూపుతున్నాయని ప్రకటన
- ఆర్థిక సమస్యలు ఒక్కసారిగా బయటపడొచ్చని హెచ్చరిక

# పేదల కోసం మరో 3 లక్షల ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం

- కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్‌తో కలిసి శంకుస్థాపన చేయనున్న సీఎం చంద్రబాబు
- దేశంలోనే తొలిసారిగా 3డీ కాంక్రీట్ ప్రింటింగ్ ఇళ్ల ప్రాజెక్టుకు భూమిపూజ
- గుంటూరు జిల్లా తెనాలి నియోజకవర్గంలో రేపు ఈ కార్యక్రమం
- గత 28 నెలల్లో ప్రభుత్వం 5.50 లక్షల ఇళ్లను లబ్ధిదారులకు అందించింది



**అమరావతి**

రాష్ట్రంలో పేదల సొంతింటి కలను సాకారం చేసే దిశగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక ముందడుగు వేస్తోంది. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన-గ్రామీణ్ (గ్రామీణ్-+) 2.0 పథకం కింద కేంద్ర ప్రభుత్వం కొత్తగా మంజూరు చేసిన మూడు లక్షల ఇళ్ల నిర్మాణానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో కలిసి రేపు (అక్టోబరు 4) భూమిపూజ చేయనున్నారు. గుంటూరు జిల్లా తెనాలి నియోజకవర్గంలోని బుర్రిపాలెం గ్రామంలో ఈ కార్యక్రమం జరగనుంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ 28 నెలల కాలంలో ఇప్పటికే 5.50 లక్షల ఇళ్లను లబ్ధిదారులకు అందించింది. గతేడాది నవంబరులో 3 లక్షలు, ఈ ఏడాది మార్చిలో 2.50 లక్షల ఇళ్లకు సామూహిక గృహ ప్రవేశాలు నిర్వహించిన ప్రభుత్వం, ఇప్పుడు మరో భారీ కార్యక్రమానికి శ్రీకారం చుడుతోంది. వివరాలు 2లో..



## అమరావతిలో గ్రామకంఠాల మినహాయింపులపై పునఃపరిశీలన

- మంత్రి నారాయణకు సీఎం ఆదేశం
- రాజధాని గ్రామాల్లో 2014-19 మధ్య ఇచ్చిన గ్రామకంఠాల మినహాయింపులు పునఃపరిశీలించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు
- నిబంధనల ప్రకారం గ్రామ కంఠాలను నిర్ధారించారా లేదా అనేది పరిశీలించాలని సీఎం ఆదేశాలు జారీ

**అమరావతి**

రాజధాని అమరావతి పరిధిలోని గ్రామకంఠాల అంశాన్ని పురపాలక శాఖ మంత్రి నారాయణ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లారు. శుక్రవారం రాత్రి సీఎంతో సుదీర్ఘంగా చర్చించిన అనంతరం 2014-19లో గ్రామకంఠాలుగా గుర్తించి భూసమీకరణ నుంచి ఇచ్చిన మినహాయింపులను పునఃపరిశీలించాలని సీఎం ఆదేశించారు. నిబంధనల ప్రకారమే గ్రామకంఠాలను నిర్ధారించారా? మినహాయింపులు సక్రమంగా ఇచ్చారా? అనే అంశాలను పూర్తిస్థాయిలో పరిశీలించి నివేదికను సీఆర్డీఏ అథారిటీకి సమర్పించాలని సూచించారు. రాజధాని వివరాలు 2లో..

## ఆ ఎన్నికలన్నీ చట్టవిరుద్ధమే



- లోక్‌సభ, అసెంబ్లీలను రద్దు చేయాలి'
- కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే సంచలన డిమాండ్
- కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సంచలన ఆరోపణలు
- దేశంలో అన్ని ఎన్నికలు చట్టవిరుద్ధంగానే నిర్వహిస్తున్నారని వ్యాఖ్యలు
- లోక్‌సభ, అసెంబ్లీలను రద్దు చేసి బ్యాలెట్ పేపర్ పద్ధతిలో మళ్లీ ఎన్నికలు జరపాలని డిమాండ్

## అమిత్ షా తెలంగాణ పర్యటన రద్దు



- చివరి నిమిషంలో కీలక నిర్ణయం!
- తొలుత అక్టోబర్ 4న పర్యటనకు ఖరారైన షెడ్యూల్
- మెదక్, కరీంనగర్‌లో పర్యటనకు ఏర్పాట్లు పూర్తి
- షెడ్యూల్‌లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు
- నిరాశలో బీజేపీ శ్రేణులు



## దేశవ్యాప్త నిరసనలను ఒకే వేదికపైకి తెచ్చేందుకు రాహుల్ శ్రీకారం

- 'సత్యాగ్రహ' డిజిటల్ ప్లాట్‌ఫామ్ ప్రారంభం
- కీలక నిర్ణయం తీసుకున్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ
- దేశవ్యాప్త నిరసనలను ఒకే వేదికపైకి తెచ్చేందుకు సత్యాగ్రహ డిజిటల్ ప్లాట్‌ఫామ్ స్టార్ట్
- ఒంటరిగా వినిపించే గొంతుక అణిచివేతకు గురవుతుంది : రాహుల్

# క్వాంటం వ్యాలీగా అమరావతి

-మొదటిపేజీ తరువాయి

రూపొందించిన ఐదు "క్యూ-శివ" క్వాంటం కంప్యూటర్లను సీఎం ఆవిష్కరించారు. క్యూబిట్ ఫోర్స్ సంస్థ, చండీఘడ్ యూనివర్సిటీ సంయుక్తంగా అభివృద్ధి చేసిన ఈ క్యూ-శివ కంప్యూటర్లు మినీ టెస్టింగ్ క్వాంటం ల్యాబ్‌లుగా పనిచేస్తాయి. వీటితో పాటు 4 కెల్విన్ ప్రాసెసర్ 'సృష్టి'ని కూడా ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా క్యూబిట్ సంస్థ సీఈఓ వెంకటసుబ్రమణ్యం మాట్లాడుతూ.. ఈ కంప్యూటర్ల తయారీకి అవసరమైన కొన్ని కీలక కాంపోనెంట్లు ప్రపంచంలో ఒకటి రెండు చోట్ల మాత్రమే లభిస్తాయని, అలాంటివి మన మచిలీపట్నంలో దొరకడం విశేషమని తెలిపారు. తమ ప్రయత్నానికి సీఎం చంద్రబాబు అందించిన సహకారం మరువలేనిదని ఆయన పేర్కొన్నారు. అనంతరం క్యూబిట్ ప్రతినిధుల కృషిని అభినందించిన ముఖ్యమంత్రి, వారితో కలిసి సెల్ఫీ దిగి ఉత్సాహపరిచారు.



**అమరావతి డిక్లరేషన్.. డీప్‌టెక్‌కు ఊతం**

ఈ సదస్సులో ఏపీ ప్రభుత్వం, పాన్ ఐఐటీ అలుమ్ని ప్రతినిధులు సంతకాలు చేసిన 'అమరావతి డిక్లరేషన్' ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. దీని ప్రకారం, అమరావతిలో ఏపీ ప్రభుత్వం-పాన్ ఐఐటీ అలుమ్ని ఇండియా ఆధ్వర్యంలో ఒక శాశ్వత కౌన్సిల్ ఏర్పాటు కానుంది. డీప్‌టెక్ స్టార్టప్‌లు, ఆవిష్కరణలు, పెట్టుబడులను ప్రోత్సహించేందుకు రూ.500 కోట్ల పాన్ ఐఐటీ అమరావతి వెంచర్ ఫండ్‌ను ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించారు. ఈ కౌన్సిల్ ద్వారా రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలు, పరిశ్రమలు, స్టార్టప్‌లను సమన్వయం చేస్తారు. రాష్ట్రంలోని విద్యా సంస్థల్లో 10 ఇండస్ట్రీ చైర్స్ ఏర్పాటు చేయడం, 100 మంది గ్లోబల్ ఐఐటీ మెంటర్లతో స్టార్టప్‌లకు మార్గనిర్దేశం చేయడం, 23 ఐఐటీల నుంచి టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్ వంటివి ఈ డిక్లరేషన్‌లోని ముఖ్యాంశాలు. క్వాంటమ్-ఏఐ, సెమీకండక్టర్లు, స్పేస్-డిఫెన్స్ వంటి రంగాల్లో పెట్టుబడులను ఆకర్షించి, 2030 నాటికి కనీసం 50 స్టార్టప్‌లను ఇంక్యుబేట్ చేయాలనే లక్ష్యాన్ని నిర్దేశించారు.

**క్వాంటం వ్యాలీగా అమరావతి: సీఎం చంద్రబాబు**

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ.. "గతంలో ఐటీని ప్రోత్సహిస్తే ప్రపంచవ్యాప్తంగా మన తెలుగువారు నిపుణులుగా ఎదిగారు. ఇప్పుడిక సిలికాన్ వ్యాలీ గురించి కాదు, అమరావతిలోని క్వాంటం వ్యాలీ గురించి ప్రపంచం చర్చించుకుంటుంది" అని ధీమా వ్యక్తం చేశారు. గతంలో తాను విజన్ 2020 తీసుకువచ్చినప్పుడు కొందరు '420' అంటూ హేళన చేశారని, కానీ దాని ద్వారానే విద్యుత్, రహదారుల వంటి రంగాల్లో సంస్కరణలు వచ్చాయని గుర్తుచేశారు. ప్రధాని మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో పయనిస్తోందని, 2047 నాటికి భారత్ ప్రపంచంలోనే అగ్రగామి ఆర్థిక వ్యవస్థగా ఎదగడాన్ని ఎవరూ ఆపలేరని అన్నారు. జాతి నిర్మాణంలో భాగమైన ఐఐటీయన్లు వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర లక్ష్యాల సాధనకు సహకరించాలని పిలుపునిచ్చారు. ఐబీఎం-టీసీఎస్, ఎల్ అండ్ టీ సంయుక్తంగా ఏర్పాటు చేయనున్న క్వాంటం కంప్యూటర్ ఆపరేషన్స్ వచ్చే ఏడాది ఫిబ్రవరి నుంచి అమరావతి నుంచే ప్రారంభమవుతాయని చంద్రబాబు ప్రకటించారు. భవిష్యత్తులో కేవలం వినియోగించుకోవడమే కాకుండా, క్వాంటం కంప్యూటర్లను తయారు చేసి ఎగుమతి చేసే స్థాయికి ఆంధ్రప్రదేశ్ చేరుకుంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఏపీ అన్ని రంగాల్లో అగ్రగామిగా ఉండాలనే విజన్‌తో ముందుకెళ్తున్నాం

ప్రపంచానికి భారత్ మోడల్‌ను చూపిద్దామని అది అమరావతి నుంచే వస్తుందని ఐటీ శాఖ మంత్రి లోకేశ్ అన్నారు. ఆ సామర్థ్యం మనకు ఉందనే విషయాన్ని ప్రపంచంతో పాటు దేశంలోని యువతకూ చెబుదామని లోకేశ్ తెలిపారు. ఆవిష్కరణలు, సాంకేతిక అభివృద్ధికి ఊతమిచ్చేలా విజయవాడలో నిర్వహించిన పాన్? ఐఐటీ ఆంధ్రప్రదేశ్ సదస్సును ఆయన ప్రారంభించారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కళావేదికలో జరిగిన కార్యక్రమంలో పాన్? ఐఐటీయన్స్, ఐఐటీ డైరెక్టర్లు, కార్పొరేట్ సీఈవోలు, యూనికార్న్ సంస్థల వ్యవస్థాపకులు, పెట్టుబడిదారులు, ఐటీ నిపుణులు, విధాన నిర్ణేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ ఏ రంగంలోనైనా ఆంధ్రప్రదేశ్ నెంబర్ వన్‌గా ఉండాలనే లక్ష్యంతో తమ ప్రభుత్వం పని చేస్తోందన్నారు. 23 క్లస్టర్స్‌లో అభివృద్ధి చెందిన దేశాలుగా అవతరించడానికి అమెరికా, యూరప్‌లకు వందేళ్లు పట్టిందని లోకేశ్ తెలిపారు. దుబాయ్ 30 ఏళ్లు, సింగపూర్ 25 ఏళ్లలో అభివృద్ధి సాధించాయని పేర్కొన్నారు. వచ్చే పదేళ్లలో భారత్ కూడా ఆ స్థాయికి చేరుకుంటుందన్నారు. ఆ ప్రయాణంలో ఆంధ్రప్రదేశ్ అందరికన్నా ముందుంటుందని చెప్పారు.

'త్రీ ఎస్'తో ముందుకు: స్పీడ్, సర్వీస్, స్టెబిలిటీ అనే 'త్రీ ఎస్' మంత్రంతో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళు తున్నామని తెలిపారు. పారిశ్రామికవేత్తలు ఏపీ వైపు చూసేలా



ఎకోసిస్టమ్‌ను అభివృద్ధి చేశామని, ఒప్పందాలు చేసుకోవడంతో పాటు పరిశ్రమలు వాస్తవంగా ఏర్పాటయ్యేలా ప్రాధాన్యం ఇస్తున్నామని చెప్పారు. సంస్కరణలను ప్రకటించడం మాత్రమే కాకుండా వాటిని క్షేత్రస్థాయిలో అమలు చేయడం ముఖ్యమన్నారు. వ్యవసాయం, ఉద్యానవన రంగాలకు సమాన ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు.

"ఏపీ అన్ని రంగాల్లో అగ్రగామిగా ఉండాలనే విజన్‌తో ముందుకెళ్తున్నాం. మరో పదేళ్లలో భారత్ అభివృద్ధి చెందిన దేశాల సరసన నిలుస్తుంది. అభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్ కీలకపాత్ర పోషిస్తుంది. పారిశ్రామికవేత్తలంతా ఏపీ వైపు చూసేలా ఎకో సిస్టం అభివృద్ధి చేశాం. ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధికి ఎన్నో అవకాశాలు ఉన్నాయి. స్థిరమైన పాలనతోనే అభివృద్ధి సాధ్యమని బలంగా నమ్ముతున్నాం" - లోకేశ్, మంత్రి

డీప్‌టెక్‌కు రూ.500 కోట్ల నిధి: అమరావతి కేంద్రంగా శాశ్వత ప్రాతిపదికన పాన్ ఐఐటీ కౌన్సిల్ ఏర్పాటు చేయనున్నట్లు సదస్సులో వెల్లడించారు. డీప్‌టెక్ స్టార్టప్‌లు, ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు రూ.500 కోట్లతో పాన్ ఐఐటీ ఆంధ్రా ఫండ్ ఏర్పాటు చేయనున్నారు. రాష్ట్ర విశ్వవిద్యాలయాల్లో 100 ఇండస్ట్రీ రీసెర్చ్ చైర్స్, 100 మది సభ్యులతో గ్లోబల్ ఐఐటీ మెంటార్ నెట్‌వర్క్ ఏర్పాటుకు చర్యలు చేపట్టనున్నారు. క్వాంటమ్ కంప్యూటింగ్, స్పేస్, ఏరోస్పేస్, డిఫెన్స్ మాన్యుఫ్యాక్చరింగ్, హెల్త్‌కేర్, అగ్రిటెక్, నీటి భద్రత తదితర అంశాలపై సదస్సులో చర్చలు జరిగాయి. చంద్రబాబు 4.0 ఆపరేటింగ్ సిస్టమ్‌కు యంగ్ అండ్ డైనమిక్ హార్డ్‌వేర్ తోడైందని లోకేశ్ వ్యాఖ్యానించారు. ప్రతి 100 రోజులకు అమరావతి నిర్మాణంలో పురోగతి కనిపిస్తోందని తెలిపారు. పాన్? ఐఐటీ సదస్సుకు హాజరైన ప్రతినిధులు అమరావతి నిర్మాణ పనులను పరిశీలించాలని కోరారు. ప్రపంచస్థాయి ప్రమాణాలతో అంతర్జాతీయ విమానాశ్రయం కూడా అందుబాటులోకి రానుందని వెల్లడించారు. దేశంలోని 23 ఐఐటీల పూర్వ విద్యార్థులు అమరావతి వేదికగా కలుసుకోవడం సంతోషంగా ఉందన్నారు.

# వైసీపీ ఓటు షేరు ఎందుకు తగ్గింది

**విజయవాడ :** ఏపీలో స్థానిక ఎన్నికలు త్వరలో జరగబోతున్నాయి. ఈ నేపథ్యంలో ఎవరి లెక్కల్లో వారు ఉన్నారు. సీట్ల సర్దుబాటు.. ఇతర వ్యవహారాలు జోరుగా సాగుతున్నాయి. సహజంగా కూటమిలో పోటీ అధికంగా ఉంది. వైసీపీలో పోటీ చేయడానికి ఎవరూ ముందుకు రావడంలేదని వాదనలు ఉన్నాయి. ఇలా సాగుతున్న రాజకీయ వ్యవహారంలో చాణక్య సంస్థ సర్వే నిర్వహించింది. ఈ సర్వే ప్రకారం 2024 తర్వాత 4.37 ఓట్ షేర్ ను వైసిపి కోల్పోయింది.. టిడిపి తో పోల్చితే దాదాపు 11.90 శాతం తేడా ఓటు బ్యాంకు కనిపిస్తోంది. ఎమ్మెల్యేలలో లోకేష్ టాప్ లో ఉన్నారు. 175 నియోజకవర్గాలలో 52, 500 మంది ఓటర్లను పరిశీలించారు. రెండు నెలలపాటు సర్వే నిర్వహించారు. అయితే కూటమి బలం తగ్గడం కాదు కదా.. భారీగా పెరిగింది. 2024 లో జరిగిన ఎన్నికలతో పోల్చి చూస్తే చాణక్య సర్వే చెప్పిన దాని ప్రకారం చూస్తే.. టిడిపి ఓటు బ్యాంకు 45. 60% నుంచి 46.90 శాతానికి పెరిగింది. మొత్తంగా ఓటు బ్యాంకు 1.30 శాతానికి పెరిగింది. వైసీపీకి 2024 ఎన్నికల్లో 39.37 ఓటు బ్యాంకు లభించింది. ఇప్పటికి అది 35% పడిపోయింది. జనసేనకు నాడు ఓటు బ్యాంకు 8.53 శాతం గా ఉంది. ఇప్పుడు అది తొమ్మిది శాతానికి చేరుకుంది. మొత్తంగా 0.47 ఓటు శాతం పెరిగింది. బిజెపికి 2.83 శాతం ఉండగా.. ఇప్పుడు అది 3.5 జీరోకి జరిగింది. మొత్తంగా 0.67 శాతం ఓటు బ్యాంకు పెరిగింది. ఇక ఇతరులు 3.67 నుంచి 5.60 వరకు శాతాన్ని పెంచుకున్నారు. మొత్తంగా మూడు పార్టీల ఓటు షేర్ దాదాపు 57% నుంచి 59.4 శాతానికి చేరుకుంది. అధికారులకు వచ్చిన తర్వాత ఓటు బదిలీ మరింత బలపడింది. 4.37 పాయింట్ల ఫలితమే ఈ సర్వేలో అతిపెద్ద మార్పు. ఓటు షేర్ 35% పడిపోయింది. రఫ్ఫా రఫ్ఫా నినాదాలు మాత్రమే చెబుతున్న వైసిపి నాయకులు.. ప్రజా సమస్యలను పట్టించుకోకపోవడం వల్లే ఈ సమస్య ఎదురయిందని విశ్లేషకులు అంటున్నారు. ఇప్పటికైనా పకడ్బందీగా వ్యవహరించకపోతే 35 శాతం ఓటు బ్యాంక్ కూడా తగ్గిపోతుందని విశ్లేషకులు చెబుతున్నారు. ఈ గణాంకాలు చూస్తే వైసిపి కోల్పోవడం కష్టంగానే కనిపిస్తోంది. వైసిపి కోల్పోయిన ఓట్లలో కొంత భాగం ఇతరుల వైపు వెళ్ళింది. అటు కూటమి.. ఇటు వైసీపీ మీద అసంతృప్తితో ఉన్నవారు కాంగ్రెస్ లాంటి ప్రత్యామ్నాయాల వైపు చూస్తున్నారు. ఎమ్మెల్యేలలో లోకేష్.. కోటం.. పవన్ కళ్యాణ్ వరుసగా టాప్ మూడు స్థానాలలో ఉన్నారు. ఇక వైసిపి ఎమ్మెల్యేలలో చివరికి జగన్ తో ఎవరూ పెద్దగా క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. బెంగళూరు నుంచి వచ్చిన తర్వాత మాత్రమే జగన్ పులివెందులలో హడావిడి చేస్తున్నారని.. ఆ తర్వాత జనాల బాధలను పట్టించుకునేవారు లేరని సర్వేలో తేలింది. మంత్రులుగా ఉన్నప్పటికీ పవన్ కళ్యాణ్ పిఠాపురం విషయంలో.. లోకేష్ మంగళగిరి విషయంలో మరింత దూకుడు ప్రదర్శిస్తున్నారని తెలుస్తోంది. చంద్రబాబు అయితే కుప్పం విషయంలో వారానికి రెండు రోజులు సమయం కేటాయిస్తున్నారని.. ముఖ్యమంత్రిగా ప్రతిరోజు కుప్పం వెళ్లడం సాధ్యం కాదు కాబట్టి.. ఆయన నియమించుకున్న ప్రతినిధుల ద్వారా ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నారు.. ముఖ్యమంత్రి అయిన తర్వాత కుప్పం విషయంలో చంద్రబాబు నిత్యం పర్యవేక్షణ చేస్తున్నారు. అందువల్లే ఆయన పనితీరు కూడా అద్భుతంగా ఉందని ఈ సర్వేలో తేలింది.

**రాజకీయాల్లోకి కేకే**

దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా చిత్రవిచిత్రమైన నంబర్లతో, సర్వేల పేరుతో సోషల్ మీడియాలో విపరీతమైన హంగామా సృష్టించిన కేకే సర్వేస్ అధినేత కిరణ్ కొండేటి ఇప్పుడు నేరుగా రాజకీయ రంగప్రవేశానికి సిద్ధమవుతున్నారు. ఇప్పటివరకు తెరవెనుక కూర్చుని ఓట్ల శాతం, సీట్ల లెక్కలంటూ గాల్లో మేడలు కట్టిన ఆయన.. ఇప్పుడు నేరుగా రాజకీయ రంగంలోకి దిగుతున్నట్లు ప్రకటించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే అర్హులైన ప్రజలను కుల, మత, జాతి విభేదాలు లేకుండా ప్రోత్సహించడానికే ఏకం అనే ప్లాట్‌ఫామ్‌ను తీసుకొస్తున్నామని ప్రకటించారు. పంచాయతీ, మండల పరిషత్ నుంచి మొదలుపెట్టి రానున్న రోజుల్లో అసెంబ్లీ, పార్లమెంట్ వంటి అన్ని రకాల ఎన్నికల్లోనూ ఈ వేదిక తరఫున అభ్యర్థులను నిలబెడతామంటూ విజయవాడ స్టార్ హోటల్‌లో సమావేశం ఏర్పాటు చేసి ప్రకటించారు. గతంలో ఏదో ఒక ఎన్నికల ఫలితాన్ని అంచనా వేసి లైమ్‌లైట్‌లోకి వచ్చినప్పటికీ.. ఆ తర్వాత ఆ క్రెడిబిలిటీని సోషల్ మీడియాలో, పొలిటికల్ సర్కిల్స్‌లో క్యాష్ చేసుకునేందుకు ఆయన పడ్డ పాట్లు అందరికీ తెలిసిందే. సర్వే నంబర్ల పేరుతో పక్కా సైంటిఫిక్ స్టడీలని నమ్మబలుకుతూ ఇచ్చిన లెక్కలు పలుమార్లు తలకిందులై తీవ్ర ఎదురుదెబ్బలు తగిలాయి. జూబ్లీహిల్స్ ఎన్నికల ఫలితంతోనే ఆయన మరో ఆరా మస్తాన్ అని అందరికీ క్లారిటీ వచ్చేసింది. సొంత విశ్వసనీయతపై పెద్ద ఎత్తున ప్రశ్నలు తలెత్తడంతో, ఇక సర్వేల పేరుతో విశ్లేషణలు చెబితే ప్రజలు పట్టించుకునే స్థితిలో లేరనే వాస్తవాన్ని గుర్తించే.. ఈసారి డైరెక్ట్‌గా తానే ఒక పార్టీ లేదా రాజకీయ వేదికను తెరపైకి తెస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికలంటే గ్రామస్థాయిలో గ్రూపు తగాదాలు, భారీ ఆర్థిక వనరులు, బలమైన కేడర్‌తో ముడిపడి ఉండే వ్యవహారం. అలాంటి చోట కేవలం ఏకం అనే ఒక వేదికను సృష్టించి, ఆసక్తి ఉన్న వారికి టికెట్లు ఇస్తామంటే గ్రామాల్లో ఓట్లు రాలతాయా అన్నది కనీస ప్రశ్న.

## పేదల కోసం మరో 3 లక్షల ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం

-మొదటిపేజీ తరువాయి

రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు కేంద్రం ఇటీవలే ఈ 3 లక్షల ఇళ్లను కేటాయించింది. దీంతో ఏమాత్రం జాప్యం చేయకుండా నిర్మాణ పనులను ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇదే సమయంలో, వచ్చే ఏడాది మార్చి నాటికి మరో 4.20 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి చేసి లబ్ధిదారులకు అప్పగించాలని లక్ష్యంగా పెట్టుకుంది.

**దేశంలోనే తొలిసారిగా 3డీ ప్రింటింగ్ టెక్నాలజీ**

ఈ కార్యక్రమంతో పాటు, గృహ నిర్మాణ రంగంలో విప్లవాత్మక మార్పులకు నాంది పలుకుతూ దేశంలోనే తొలిసారిగా 3డీ కాంక్రీట్ ప్రింటింగ్ టెక్నాలజీతో ఇళ్ల నిర్మాణానికి సంబంధించిన పైలట్ ప్రాజెక్టుకు కూడా చంద్రబాబు, శివరాజ్ సింగ్ చౌహాన్ శంకుస్థాపన చేయనున్నారు. కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ, సీఎస్ఐఆర్-సీబీఆర్ఐ (రూర్కీ), ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంయుక్తంగా ఈ ప్రాజెక్టును చేపడుతున్నాయి. పైలట్ ప్రాజెక్టు కింద తెనాలి నియోజకవర్గంలోని బుర్రిపాలెం, ఓబులనాయుడు పాలెం గ్రామాల్లో రూ.14 కోట్ల అంచనా వ్యయంతో 177 ఇళ్లను నిర్మించనున్నారు. ఈ అత్యాధునిక టెక్నాలజీ ద్వారా అత్యంత వేగంగా, తక్కువ శ్రమతో నిర్మాణం పూర్తి చేయడం, నిర్మాణ వ్యర్థాలను తగ్గించడం, నాణ్యత, పటిష్ఠతను పెంచడం సాధ్యమవుతుందని అధికారులు వివరిస్తున్నారు.

**ముఖ్యమంత్రి పర్యటన వివరాలు**

సీఎం చంద్రబాబు ఆదివారం ఉదయం 10:15 గంటలకు ఉండవల్లిలోని క్యాంపు కార్యాలయం నుంచి బయలుదేరి 10:35 గంటలకు బుర్రిపాలెం చేరుకుంటారు. ఉదయం 10:40 గంటలకు 3డీ ఇళ్ల నిర్మాణ పైలట్ ప్రాజెక్టుకు భూమిపూజ చేసి, అనంతరం లబ్ధిదారులతో సమావేశమవుతారు. 11:10 గంటలకు అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగిస్తారు. పర్యటన ముగించుకుని మధ్యాహ్నం 1:35 గంటలకు తిరిగి క్యాంపు కార్యాలయానికి చేరుకుంటారు.

## అమరావతిలో గ్రామకంఠాల మినహాయింపులపై పునఃపరిశీలన

-మొదటిపేజీ తరువాయి

పరిధిలోని 29 గ్రామాల్లో 2014-19 మధ్య గ్రామకంఠం కింద పరిగణించిన భూములను భూసమీకరణ నుంచి మినహాయించారు. రాజధాని ప్రకటన చేసే నాటికి ఉన్న గ్రామకంఠాలతో పాటు విస్తరించిన ప్రాంతాలను ఉపగ్రహ చిత్రాలు, రెవెన్యూ రికార్డుల ఆధారంగా గుర్తించారు. వాటితో పాటు గ్రామాలను ఆనుకుని ఉన్న పొగాకు బ్యారెన్‌లు, పశువుల కొట్టాలు తదితర నిర్మాణాలను కూడా నిబంధనల మేరకు మినహాయింపుగా పరిగణించారు. ఇందుకుగానూ సీఆర్డీఏ కొన్ని నిబంధనలు రూపొందించింది.

**698 దరఖాస్తులు 17 మందికే అర్హత**

2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తమ స్థలాలను గ్రామకంఠాలుగా పరిగణించి భూసమీకరణ నుంచి మినహాయించాలని 698 మంది రైతులు దరఖాస్తు చేసుకున్నారు. వీటి పరిశీలనకు ప్రభుత్వం గుంటూరు జిల్లా జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో కమిటీని ఏర్పాటు చేసింది. క్షేత్రస్థాయిలో పరిశీలించిన కమిటీ 17 మందికి మాత్రమే మినహాయింపు ఇచ్చేందుకు అర్హత ఉందని తేల్చింది. దీంతో దరఖాస్తు చేసుకున్న మిగతా రైతుల్లో అసంతృప్తికి కారణమైంది.

**గత మినహాయింపులపై ఆరోపణలు**

2014-19 మధ్య కొందరికి నిబంధనలకు విరుద్ధంగా గ్రామకంఠాల నుంచి మినహాయింపులు ఇచ్చారని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు. కొందరు సీఆర్డీఏ అధికారులు లబ్ధిదారులతో కుమ్మక్కయ్యారంటూ వారు అభ్యంతరాలు వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో మంత్రి నారాయణ సీఎంతో చర్చించగా, గతంలో ఇచ్చిన మినహాయింపులన్నీ పునఃపరిశీలించాలని సీఎం ఆదేశించినట్లు మంత్రి కార్యాలయం తెలిపింది. మరోవైపు గ్రామకంఠాల మినహాయింపులపై ప్రభుత్వం స్పష్టత ఇచ్చింది. 2014 డిసెంబరు 8ను కటాఫ్ తేదీగా పరిగణిస్తున్నట్లు తెలిపింది. ఆ తేదీకి ముందే నిర్మాణాలు ఉన్న భూములు, చదరపు గజాల ప్రాతిపదికన రిజిస్ట్రేషన్లు జరిగిన ప్లాట్లను నిబంధనల ప్రకారం మినహాయింపునకు పరిగణించినట్లు వెల్లడించింది. గ్రామ నివాస ప్రాంతానికి దూరంగా ఉన్న ఖాళీ వ్యవసాయ భూములు, కటాఫ్ తేదీ తర్వాత రిజిస్ట్రేషన్లు జరిగిన భూములకు మినహాయింపు వర్తించదని స్పష్టం చేసింది. ఇప్పటికే 6,473.72 ఎకరాలను ఎల్‌పీఎస్ నుంచి మినహాయించారు. అపరిష్కృత దరఖాస్తుల పరిశీలనకు 2026 జనవరిలో జిల్లా స్థాయి కమిటీని ఏర్పాటు చేశారు. కమిటీకి వచ్చిన 685 దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, రికార్డులు, శాటిలైట్ చిత్రాలు, రిజిస్ట్రేషన్ వివరాల ఆధారంగా నిర్ణయాలు తీసుకున్నట్లు ప్రభుత్వం తెలిపింది. అర్హులైన రైతులకు నిబంధనల ప్రకారం అన్ని ప్రయోజనాలు అందిస్తామని సీఆర్డీఏ స్పష్టం చేసింది.

## గ్లోబల్ హార్టికల్చర్ హబ్ సభ భారీ సక్సెస్.

**రాయచోటి :** అన్నమయ్య జిల్లా మదనపల్లెలో జరిగిన హార్టికల్చర్ హబ్ సభ భారీ సక్సెస్ అయిందని టిడిపి రాష్ట్ర కార్యదర్శి గాజుల కాదర భాష పేర్కొన్నారు. శనివారం రాయచోటి లోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో గాజుల ఖాదర్ బాషా మాట్లాడారు.మంత్రి రాంప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో మదనపల్లె హార్టికల్చర్ హబ్ సభకురాయచోటి నుండి తండోపతండాలుగా ప్రజలు రైతులు. తరలి వెళ్లారని వివరించారు.రాయలసీమలో వ్యవసాయ ఆధారిత ఆర్థిక వ్యవస్థకు హార్టికల్చర్ హబ్ ఎంతో బలం. చెప్పారు.మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో రాయచోటి నుండి పెద్ద ఎత్తున మదనపల్లె నందు జరిగిన హార్టికల్చర్ హబ్ సభకు తరలివచ్చిన ప్రజలు మరియు రైతులు కు హృదయపూర్వక అభినందనలు నమస్కారములు గాజుల ఖాదర్బాషా తెలియజేశారు..రాయలసీమలో వ్యవసాయ ఆధారిత ఆర్థిక వ్యవస్థకు హార్టికల్చర్ హబ్ ఎంతో బలమని తద్వారా ఉద్యాన పంటలకు మార్కెట్ గిట్టుబాటు ధరలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు హార్టికల్చర్ హబ్ తో ఒకపక్క రైతుల ఆదాయం కూడా పెరుగుతుందని దీనివల్ల రాయలసీమలోని రైతులందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారని ప్రపంచ చరిత్రలోనే ఏ దేశంలో లేని విధంగా మన రాష్ట్రంలో ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు మరియు ఐటీ విద్యాశాఖ మాత్యులు నారా లోకేష్ బాబు కృషితో లక్ష కోట్ల రూపాయలతో హార్టికల్చర్ హబ్ ఏర్పాటు ఒక చారిత్రాత్మకమైన విషయమని ఇది చరిత్రలో నిలిచిపోతుందని తెలిపారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఏకైక లక్ష్యం రాయలసీమను రతనాల సీమగా చూడాలన్నది ఆయన లక్ష్యం అని తెలిపారు దేశానికే వెన్నముకా రైతులని రైతులు సంతోషంగా ఉండాలని రైతులు బాగుంటే రాష్ట్రం బాగుంటుంది అనే నినాదంతో అన్నదాతకు ప్రయోజనం చేకూర్చేందుకు ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు మరియు ఐటి విద్యాశాఖ మంత్రివర్యులునారా లోకేష్ బాబు యొక్క కృషితో రిలయన్స్ అధినేత అనంత్ అంబానీ కి కష్టపడి ఒప్పించి మదనపల్లెలో హార్టికల్చర్ హబ్ ఏర్పాటు చేయడం అలాగే ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ కు కూడా శంకుస్థాపన చేయడం 2026 అక్టోబర్ టు సీమ చరిత్రలో నిలిచిపోతుందని తెలిపారు చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఎంతో ముందుకు వెళుతుందని రాయలసీమను ఒకపక్క వాటర్ సెక్యూర్డ్ రీజియన్ గా తీర్చిదిద్దే ప్రయత్నం కూడా చేస్తున్నారని తెలిపారు రైతుల కుటుంబంలో చంద్రబాబు నాయుడు పుట్టినారు కాబట్టి ఆయనకు రైతుల కష్టాలు బాగా తెలుసు అని 1997లోనే ఇజ్రాయిల్ నుంచి డ్రిప్ ఇరిగేషన్ తీసుకొచ్చి రైతులకు చంద్రబాబు పరిచయం చేశారని చెప్పారు ఎన్నో పత్రికలలో చంద్రబాబు చూపించిన విధులను చూసి చంద్రబాబును వాటర్ మాన్ గా రాస్తే వైసిపి పార్టీ ఓర్వలేక నానా దుర్భాష పదజాలాలు వాడినారని తెలిపారు ఈరోజు రాష్ట్రంలో ఉన్న ప్రతి రైతు చంద్రబాబు నాయుడు పరిపాలనపై నమ్మకంతో హర్షం వ్యక్తం చేస్తున్నారని చంద్రబాబు నాయుడు ఒక్కరే రైతుల గురించి రాత్రింపగలు ఆలోచిస్తున్నారని గత వైసీపీ ప్రభుత్వంలో రైతులు అప్పుల్లో కురుకుపోయారని వైసీపీ ప్రభుత్వంలో రైతుల ఆత్మహత్యల్లో దేశంలోనే మొదటి స్థానంలో అప్పుడు ఉన్నదని ఇప్పుడు ప్రతి రైతు హాయిగా చంద్రబాబు నాయుడు దీవెనలు అందిస్తున్నారని తెలిపారు తీవ అన్నదాత సుఖీభవ కింద ప్రతిరైతు ఖాతాలో 20000 రూపాయలు జమ చేసిన ఏకైక ముఖ్యమంత్రి ఎవరైనా ఉన్నారంటే చంద్రబాబు నాయుడు ఒక్కరే అని తెలిపారు అలాగే రాయచోటి లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాయచోటి రూరల్ టిడిపి మండల అధ్యక్షులు గండికోట సుధాకర్ మీడియాతో మాట్లాడుతూ రాయలసీమ గ్లోబల్ హార్టికల్చర్ హబ్ తో వైసీపీ పార్టీలో వణుకు పుట్టిందన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజానికి ప్రతి ఒక్కరూ సహకరించాలి సవిత.

**విద్యార్థులు క్రమ శిక్షణతో చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలి.**

**మహిళల భద్రత, రోడ్డు భద్రత పై ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలి మంత్రి సవిత.**



**పెనుకొండ, పెన్ సత్తా, అక్టోబర్ 03:** డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి సవిత పిలుపునిచ్చారు. విద్యార్థులు క్రమ శిక్షణతో చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. డ్రగ్స్ వినియోగం, విక్రయాల గురించి సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు లేదా టోల్ ఫ్రీ నంబర్ కు తెలియజేయాలని కోరారు.
పెనుకొండ లో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయం సమీపంలో ఎస్ఆర్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సొంత నిధులతో నిర్మించిన పోలీస్ పరేడ్ గ్రౌండ్ ను మంత్రి సవిత ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఆపరేషన్ త్రిశూల్--అవేర్‌నెస్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, ఎస్పీ సతీష్ కుమార్, పోలీస్ అధికారులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు హాజరయ్యారు. డ్రగ్స్ మహమ్మారిని సమాజం నుంచి నిర్మూలించేందుకు ప్రభుత్వం పలు చర్యలు చేపడుతోందని మంత్రి తెలిపారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ చదువు, క్రీడల పై దృష్టి సారించాలని సూచించారు. యువతకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటోందని, స్థానికంగా పరిశ్రమలు, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతున్న నేపథ్యంలో వాటిని సద్వినియోగం చేసుకునేలా విద్యార్థులు తమను తాము తీర్చిదిద్దుకోవాలని అన్నారు. మహిళల రక్షణ బాధ్యత అందరిదీ:
మహిళల భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని మంత్రి సవిత అన్నారు. మహిళలను గౌరవించాలని, వారి రక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని కోరారు. వాహనాలు నడిపేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విద్యార్థులు సెల్‌ఫోన్ వినియోగాన్ని పరిమితం చేసుకోవాలని మంత్రి అన్నారు. అవసర మైన సందర్భాల్లో మాత్రమే ఫోన్లను ఉపయోగిస్తూ చదువు, క్రీడలు, క్రమ శిక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. జీరో డ్రగ్స్, మహిళలకు భద్రత, రోడ్డు భద్రత లక్ష్యంగా ప్రజలు, యువత కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పోలీస్ అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన మంత్రి సవిత.



- రూ.20 కోట్లతో హెచ్ఏఎం నిధులతో రోడ్లు, డ్రైనేజీలు, సెంట్రల్ లైటింగ్ పనులు.
- సొంత నిధులతో రూ.5 లక్షలతో నిర్మించిన పార్కు ప్రారంభం.
- మరో రెండు చోట్ల రూ.30 లక్షలతో సీసీ రోడ్లకు భూమిపూజ.

**పెనుకొండ, పెన్ సత్తా, అక్టోబర్ 03:** పట్టణ అభివృద్ధికి పెద్దపీట వేస్తూ పెనుకొండలో పలు అభివృద్ధి పనులను రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి ఎస్. సవిత ప్రారంభించి, మరికొన్ని అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు. పెనుకొండ లోని చావిడి వద్ద ప్రజలు విశ్రాంతి తీసుకునేందుకు మంత్రి సవిత తన సొంత నిధులు రూ.5 లక్షలతో నిర్మించిన పార్కును ప్రారంభించారు. ప్రజలకు ఆహ్లాదకర మైన వాతావరణంతో పాటు విశ్రాంతి సౌకర్యం కల్పించాలనే ఉద్దేశంతో ఈ పార్కును ఏర్పాటు చేశారు. అనంతరం రామాలయం స్ట్రీట్ వద్ద రూ.20 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు మంత్రి భూమి పూజ చేశారు. అలాగే భోగసముద్రం చెరువు వద్ద రూ.10 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. రూ.20 కోట్లతో పట్టణ అభివృద్ధి పనులు: అనంతరం మున్సిపల్ కార్యాలయం నందు హెచ్ఏఎం (హైబ్రిడ్ యాన్యుటీ మోడల్) నిధులతో పెనుకొండ పట్టణంలో రూ.20 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు మంత్రి సవిత శంకుస్థాపన చేసి శిలాఫలకంను ఆవిష్కరించారు. ఈ నిధులతో పట్టణ పరిధిలో సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, సెంట్రల్ డివైడర్లు, సెంట్రల్ లైటింగ్ తదితర మౌలిక వసతుల అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ పెనుకొండ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. ప్రజలకు అవసర మైన మౌలిక వసతులను కల్పించేందుకు ప్రాధాన్యత ఇస్తున్నామని, పట్టణం లోని ప్రతి ప్రాంతానికి అభివృద్ధి ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. చేపట్టిన అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత గడువు లోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటు లోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు గంటా పరామర్శ



యు.ఎ.ఈ. నుంచి భాస్కరరావును రప్పించే చర్యలు.



**విశాఖపట్నం, పెన్ సత్తా, అక్టోబర్ 03:** మధురవాడ ఐటీ సెజ్ బీచ్ లో మునిగి మృతి చెందిన విద్యార్థుల తల్లిదండ్రులను భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు శనివారం కేజీహెచ్ లో పరామర్శించారు. ఎంతో భవిషత్ ఉన్న చిన్నారుల మరణం తీవ్రంగా కలచి వేసిందన్నారు. పెద్దగా టూరిస్టులు రాని ఐటీ సెజ్ బీచ్ లో వినాయక నిమజ్జనాల కోసం ఏర్పాట్లు చేశారని, దాన్ని మూసివేయాలని ఆదేశించామని తెలిపారు. భవిష్యత్ లో ఇలాంటి దురదృష్టకర ఘటనలు జరగకుండా కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. నెల రోజుల క్రితం ఉపాధి కోసం యు.ఎ.ఈ. వెళ్లిన మృతుడు సతరావు సూర్యప్రకాష్ తండ్రి భాస్కరరావు భారతదేశానికి రావడానికి కంపెనీ సెలవు ఇవ్వని విషయాన్ని గంటా దృష్టికి తీసుకురాగా ఢిల్లీలో ఏపీ వ్యవహారాలు చూసే ఐ.ఎ.ఎస్. అధికారి ఆర్జా శ్రీకాంత్ తో మాట్లాడారు. ఎంబసీ తో మాట్లాడి భాస్కరరావును రప్పిస్తామని పేర్కొన్నారు.

# గ్రామకంఠాల సమస్య పై ఎమ్మెల్యేను కలిసిన కమిటీ సభ్యులు.

**గోపాలపట్నం, పెన్ సత్తా, అక్టోబర్ 03:** అడివివరం ప్రజా రైతు సేవా సంఘం అధ్యక్షులు సిరిపురపు వరాహనరసింహం ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటైన కమిటీ సభ్యులు శనివారం పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ పెతకంశెట్టి గణ వెంకట రెడ్డి నాయుడు ని కలిసి కమిటీ సభ్యులను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా పంచగ్రామాల భూ సమస్యల పై కమిటీ సభ్యులు ఎమ్మెల్యే దృష్టికి పలు అంశాలను తీసుకెళ్లారు. పంచ గ్రామాల భూ సమస్యల పరిష్కారం కోసం న్యాయపోరాటానికి సిద్ధంగా ఉన్నామని కమిటీ సభ్యులు తెలిపారు. రైతులతో పాటు రైతుల నుంచి కొనుగోలు చేసిన ఖాళీ స్థలాల యజమానుల హక్కులను పరి రక్షించేలా ఈ సమస్యను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లాలని ఎమ్మెల్యే ని కోరారు. అదే విధంగా, పంచ గ్రామాల్లోని మిగిలిన గ్రామకంఠాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, అడివివరంలో ఉన్న మూడు గ్రామకంఠాలను 22-ఏ1(సి)లో చేర్చడం వల్ల గత 30 సంవత్సరాలుగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. ఈ సమస్యను జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లి, ప్రజలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కమిటీ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో అడివివరం మాజీ సర్పంచ్ పాశర్ల ప్రసాద్, కర్రి స్వామి చైర్మన్, ఏసిసిఎస్,టీడీపి మాజీ వార్డు అధ్యక్షులు మేకల కాసు గోపాల్, భోగాపురపు పైడికొండ, జగ్గిరిపోతుల నరసింహమూర్తి, కమిటీ ప్రధాన కార్యదర్శి పంచదార్ల ప్రసాద్, కమిటీ ఉపాధ్యక్షులు కొలుసు శ్రీనివాసరావు, బోర మోహన్ రెడ్డి, సిరిపురపు సత్తిబాబు, పాశర్ల తరుణ్ ఆదిత్య, గొగాడ మధుబాబు తదితరులు పాల్గొన్నారు.



# యారాడ కొండ పై 800 ఎకరాలు ఐటీ హబ్ కు పల్లా ప్రతిపాదన.

- గాజువాకలో ఐటీ, పర్యాటక రంగాల అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి.
- చంద్రబాబు విజన్.. లోకేష్ కృషికి అనుగుణంగా ఐటీ విస్తరణకు కసరత్తు.
- పల్లా శ్రీనివాస రావు, టిడిపి రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే.



**విశాఖపట్నం, పెన్ సత్తా, అక్టోబర్ 03:** గాజువాక నియోజకవర్గాన్ని ఐటీ, పారిశ్రామిక, పర్యాటక రంగాలకు కీలక కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగా యారాడ కొండ పై సుమారు 800 ఎకరాల భూమిని ఐటీ, నాలెడ్జ్, టెక్నాలజీ ఆధారిత పరిశ్రమలతో పాటు పర్యాటక అభివృద్ధికి వినియోగించే అవకాశాల పై జిల్లా కలెక్టర్, ఆర్డీవో, తహసీల్దార్‌తో కలిసి పల్లా క్షేత్రస్థాయిలో పరిశీలించారు. యారాడ కొండ ప్రాంతం లోని భూమి విస్తీర్ణం, స్థితిగతులు, మౌలిక వసతులు, అభివృద్ధి అవకాశాలను పరిశీలించిన పల్లా.. ప్రశాంత మైన, ప్రకృతి రమణీయ మైన ఈ ప్రాంతాన్ని ఐటీ కంపెనీలు, గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు, స్టార్టప్‌లకు అనువైన కేంద్రంగా అభివృద్ధి చేసే అవకాశాలను పరిశీలించాలని అధికారులకు సూచించారు. ఐటీ రంగం విస్తరిస్తే స్థానిక యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు.
యారాడ--వన్‌టౌన్‌కు అనుసంధానంగా వంతెన: యారాడ లోని సాగరదుర్గ ఆలయం నుంచి ఛానల్ మీదుగా వన్‌టౌన్ పరిధి లోని వెంకటేశ్వర స్వామి ఆలయం వైపు అనుసంధాన వంతెన ఏర్పాటు చేస్తే యారాడ ప్రాంతానికి రాకపోకలు మరింత సులభతరం అవుతాయని పల్లా తెలిపారు. ఈ వంతెనతో యారాడ నుంచి ప్రధాన నగరానికి 15--20 నిమిషాల్లో చేరుకునే వెసులుబాటు లభిస్తుందని, ఐటీ ఉద్యోగులు, స్థానికులకు మెరుగైన రవాణా సౌకర్యం అందుబాటు లోకి వస్తుందని పేర్కొన్నారు. మెరుగైన కనెక్టివిటీతో యారాడలో ఐటీ, పారిశ్రామిక అభివృద్ధితో పాటు బీచ్, ఆధ్యాత్మిక పర్యాటకానికి మరింత ఊతం లభిస్తుందని తెలిపారు. చంద్రబాబు విజన్.. లోకేష్ కృషికి అనుగుణంగా :
చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రాన్ని పెట్టుబడులు, పరిశ్రమలు, సాంకేతిక రంగాలకు అనుకూల గమ్యస్థానంగా తీర్చిదిద్దే దిశగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని పల్లా పేర్కొన్నారు. ఐటీ, ఎలక్ట్రానిక్స్, టెక్నాలజీ రంగాల్లో పెట్టుబడులను ఆకర్షించేందుకు ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ చేస్తున్న కృషికి అనుగుణంగా గాజువాక లోనూ అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. యారాడలో ఐటీ హబ్ అభివృద్ధి జరిగితే విశాఖ ఆర్థికాభివృద్ధికి, స్థానిక యువత ఉపాధికి మరింత ఊతం లభిస్తుందని తెలిపారు. ఐటీ, పర్యాటక రంగాల సమగ్ర అభివృద్ధికి అవసర మైన మౌలిక వసతులు, కనెక్టివిటీ, ఇతర అవకాశాల పై సమగ్ర కార్యాచరణ రూపొందించి, యారాడకు ఉన్న అపార సామర్థ్యాన్ని సద్వినియోగం చేసుకునేలా ప్రభుత్వానికి అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని పల్లా అధికారులకు సూచించారు.

## ముత్యాలమ్మపాలెం--అనకాపల్లి ఆర్టీసీ బస్సు సర్వీసు ప్రారంభించిన పంచకర్ల రమేష్ బాబు

- ముత్యాలమ్మ పాలెం పరవాడ, ఫార్మాసిటీ లంకెలపాలెం మీదుగా అనకాపల్లికి రాకపోకలు.



**పరవాడ, పెన్ సత్తా, అక్టోబర్ 03:** మండలం లోని ముత్యాలమ్మపాలెం గ్రామ ప్రజల రవాణా సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని ముత్యాలమ్మపాలెం--అనకాపల్లి మధ్య కొత్త ఆర్టీసీ బస్సు సర్వీసును జనసేన పార్టీ ఉమ్మడి విశాఖ, అనకాపల్లి రూరల్ జిల్లా అధ్యక్షులు, పెందుర్తి నియోజకవర్గం శాసన సభ్యులు పంచకర్ల రమేష్ బాబు జెండా ఊపి బస్సు సర్వీసును ప్రారంభించారు. సందర్భంగా ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు గమాట్లాడుతూ ఈ సర్వీసు ప్రతిరోజూ ఉదయం 7.20 గంటలకు ముత్యాలమ్మపాలెం నుంచి బయలుదేరి, పరవాడ, ఫార్మాసిటీ, లంకెలపాలెం మీదుగా అనకాపల్లి ఆర్టీసీ కాంప్లెక్స్‌కు చేరుకుంటుంది. తిరిగి సాయంత్రం 4.30 గంటలకు అనకాపల్లి నుంచి బయలుదేరి ముత్యాలమ్మపాలెం చేరుకుంటుందనీ ముత్యాలమ్మపాలెం గ్రామ పంచాయతీ పరిధి లోని ప్రజలు, మత్స్యకారులు, మహిళలు, విద్యార్థులతో పాటు ఫార్మాసిటీలో పనిచేసే ఉద్యోగులకు ఈ బస్సు సర్వీసు ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. అనకాపల్లికి రాకపోకలు సాగించే ప్రయాణికులకు కూడా రవాణా సౌకర్యం మెరుగుపడుతుందన్నారు. ప్రయాణికులు ఈ సర్వీసును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకుడు అర్జిల్లి అప్పలరాజు, బీజేవైఎం అనకాపల్లి జిల్లా కార్యదర్శి మోస రామకృష్ణ ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు కి పుష్పగుచ్ఛం అందజేసి సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు. ముత్యాలమ్మపాలెం గ్రామానికి ఆర్టీసీ సర్వీసు అందుబాటు లోకి తీసుకురావడంలో సహకరించిన ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు కి ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలుపుతూ అలాగే అనకాపల్లి ఆర్టీసీ యాజమాన్యం, అధికారులు, సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పరవాడ మండల ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వ అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బీసీల రాజకీయ ఎదుగుదలను అడ్డుకుంటున్నది వైసీపీనే.

- వైసీపీ కుట్రలపై ఎమ్మెల్యే పరిటాల సునీత ఆగ్రహం.
- ఎన్ని అడ్డంకులు ఎదురైనా బీసీలకు రాజకీయ ప్రాధాన్యత కల్పిస్తామన్న సునీత.



**రాప్తాడు, పెన్ సత్తా అక్టోబర్ 03:** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే తెలుగుదేశం పార్టీ చారిత్రాత్మక నిర్ణయాన్ని అడ్డుకునేందుకు వైసీపీ నీచ రాజకీయాలు చేస్తోందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ నాయకుల బీసీ వ్యతిరేక విధానాలను, వారి ద్వంద్వ వైఖరిని ఘాటుగా విమర్శించారు. తాజా పరిణామాల పై ?ఆమె ఒక ప్రకటన ద్వారా తన అభిప్రాయాన్ని తెలియజేశారు. బలహీన వర్గాలకు రాజకీయంగా న్యాయం చేయాలనే ఏకైక ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అసెంబ్లీలో బీసీలకు 34% రిజర్వేషన్లు ఇస్తూ జీవో నెం.105, 1065 జారీ చేశారన్నారు. అయితే, స్థానిక సంస్థల ఎన్నికలు జరగకూడదని, బీసీలకు ఈ రిజర్వేషన్ దక్కకూడదని వైసీపీ నేతలు కోర్టులకు వెళ్లి అడ్డుపడటం అత్యంత హేయ మైన చర్య అని విమర్శలు చేశారు. గత వైసీపీ ఐదేళ్ల పాలనలో 34% రిజర్వేషన్లను కోర్టు కొట్టేస్తే, కనీసం సుప్రీం కోర్టు కు కూడా వెళ్లకుండా బీసీలకు ద్రోహం చేశారన్నారు. దానివల్ల స్థానిక సంస్థల్లో ఏకంగా 16,800 మంది బీసీ సోదరులు తమ పదవులను కోల్పోయారన్నారు. ఇప్పుడు మళ్లీ కూటమి ప్రభుత్వం ఆ పదవులను పునరుద్ధరిస్తుంటే ఓర్వలేక కోర్టుల ద్వారా అడ్డుకుంటున్నారన్నారు. హైకోర్టు తీర్పును గౌరవిస్తూనే, బీసీలకు న్యాయం జరిగేలా సుప్రీం కోర్టు ను ఆశ్రయించడానికి మా ప్రభుత్వం ముందుకెళ్తోందన్నారు. న్యాయపరంగా ఉన్న ప్రతి అవకాశాన్ని ఉపయోగించి బీసీల హక్కులను కాపాడేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. వెనుకబడిన వర్గాలను కేవలం ఓటు బ్యాంకులుగా మాత్రమే చూసే దౌర్భాగ్య సంస్కృతి వైసీపీదన్నారు. బీసీలకు అవకాశాలు, రాజకీయ ప్రాతినిధ్యం లేకుండా చేయాలనే కుట్రపూరిత అజెండాతోనే ఆ పార్టీ నేతలు పనిచేస్తున్నారన్నారన్నారు. సమాజంలో సగానికి పైగా ఉన్న బీసీల అభ్యున్నతి కోసం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటామని, వైసీపీ ఎన్ని కుట్రలు చేసినా బీసీలకు దక్కాల్సిన సామాజిక న్యాయాన్ని, రాజకీయ ప్రాతినిధ్యాన్ని అందించి తీరుతామని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు.

## పేద కుటుంబాలకు నిత్యావసర సరుకుల పంపిణీ చేసిన చింతమనేని.



**దెందులూరు, పెన్ సత్తా, అక్టోబర్ 03:** పెదవేగి మండలం సూర్యారావుపేట ఎం.పి.పి స్కూల్ నందు ట్రేస్, టుగెథర్ ఇండియా ట్రస్ట్ ల ఆధ్వర్యంలో 41 పేద కుటుంబాల విద్యార్థుల తల్లిదండ్రులకు నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ట్రేస్ ఇండియా ట్రస్ట్ ఫౌండర్ డా. దిడ్ల ఆంజిలో సహకారంతో దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ చేతుల మీదుగా ప్రతి కుటుంబానికి 25 కేజీల బియ్యం బస్తా, 5 రకాల నిత్యావసర సరుకులను అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, కూటమి నాయకులు, అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద విద్యార్థుల కుటుంబాలకు ఇలా అండగా నిలుస్తున్న ట్రేస్ ట్రస్ట్ సేవలు అభినందనీయమని కొనియాడారు.

# అనకాపల్లి సుందరీకరణకు వేగం పెంచుతున్న ఎమ్మెల్యే కొణతాల.





పూడిమడక రోడ్ జంక్షన్, రింగ్ ఫ్లైఓవర్ వద్ద ఆధునిక సుందరీకరణకు చర్యలు.

**అనకాపల్లి, పెన్ సత్తా, అక్టోబర్ 03:** పట్టణాన్ని మరింత సుందరంగా, ఆకర్షణీయంగా తీర్చిదిద్దడంతో పాటు ప్రధాన రహదారులు, జంక్షన్లు, ఫ్లై ఓవర్లను ఆధునిక హంగులతో అభివృద్ధి చేయడం పై మాజీ మంత్రి, అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. అనకాపల్లి పట్టణానికి మహర్దశ తీసుకురావాలనే లక్ష్యంతో అభివృద్ధి పనులతో పాటు సుందరీకరణ కార్యక్రమాలకు కూడా వేగం పెంచుతున్నారు. ఈ నేపథ్యంలో అనకాపల్లి పూడిమడక రోడ్ జంక్షన్ ఫ్లైవర్ కింద ప్రాంతం, జలగల మధుమ్ అనకాపల్లి రింగ్ ఫ్లై ఓవర్ పరిసర ప్రాంతాల్లో చేపట్టనున్న సుందరీకరణ పనుల పై ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ సంబంధిత అధికారులు, సిబ్బందితో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఆయా ప్రాంతాల్లో ప్రస్తుతం ఉన్న పరిస్థితులను పరిశీలించి, ప్రజలకు ఇబ్బందులు లేకుండా, రహదారి అందం పెరిగే విధంగా సమగ్ర ప్రణాళిక రూపొందించాలని అధికారులకు సూచించారు. ప్రధాన జంక్షన్లు, ఫ్లై ఓవర్లు పట్టణానికి ప్రవేశ ద్వారాలుగా కనిపించేలా ప్రత్యేక ఆకర్షణగా తీర్చిదిద్దాలని ఎమ్మెల్యే సూచించారు. ఆధునిక సుందరీకరణతో పాటు, బస్టాప్, పచ్చదనం, మొక్కల పెంపకం, డివైడర్ల అభివృద్ధి, విద్యుత్ అలంకరణలు, అవసర మైన చోట్ల ఆహ్లాదకర మైన కళాత్మక నిర్మాణాలు, కళాత్మక పెయింటింగ్స్, ఏర్పాటు చేసే అంశాలను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. అనకాపల్లి పట్టణానికి ముఖ్య మైన రాకపోకల మార్గం కావడంతో అక్కడ సుందరీకరణ పనులు చేపట్టేటప్పుడు ట్రాఫిక్ రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా, వాహనదారులు, పాదచారులకు సౌకర్యవంతంగా ఉండేలా డిజైన్ రూపొందించాలని కొణతాల సూచించారు. అదే విధంగా రింగ్ ఫ్లై ఓవర్ పరిసర ప్రాంతాలను కూడా సమగ్రంగా అభివృద్ధి చేసి, పట్టణ సుందరీకరణలో భాగంగా ప్రత్యేక ఆకర్షణగా తీర్చిదిద్దాలని తెలిపారు.



అనకాపల్లి పట్టణం లోకి వచ్చే ప్రజలకు మొదటి చూపు లోనే పట్టణ అభివృద్ధి స్పష్టంగా కనిపించేలా ప్రధాన కూడళ్లను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కేవలం అలంకరణకే పరిమితం కాకుండా దీర్ఘకాలికంగా నిర్వహణకు అనుకూలంగా, పర్యావరణహితంగా, ప్రజలకు ఉపయోగకరంగా ఉండే విధంగా పనులు చేపట్టాలని అధికారులకు సూచించారు.

# స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో జిల్లాకు అవార్డులు




**అనకాపల్లి, పెన్ సత్తా, అక్టోబర్ 03 :** స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా అనకాపల్లి జిల్లాకు




నాలుగు రాష్ట్ర స్థాయి అవార్డులు రావడం ఆనందకరంగా ఉందని, జిల్లాని అభివృద్ధి పథంలో నడిపించేందుకు నిరంతరం పనిచేసి రాబోయే సంవత్సరం మరిన్ని అవార్డులు ఈ జిల్లాకు వచ్చే విధంగా కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ ఆశాభావం వ్యక్తం చేశారు. గాంధీ జయంతి సందర్భంగా శుక్రవారం సాయంత్రం విజయవాడ ఏ కన్వెన్షన్ సెంటర్ లో ఏర్పాటు చేసిన స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈ పురస్కారాలను రాష్ట్ర ముఖ్యమంత్రి అందజేసినట్లు తెలిపారు. 50,000 జనాభా కంటే తక్కువ గల మున్సిపాలిటీల కేటగిరిలో స్వచ్ఛ మున్సిపాలిటీ అవార్డును యలమంచిలి మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ రాజు అందుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. గ్రామ పంచాయతీల కేటగిరిలో స్వచ్ఛ గ్రామ పంచాయతీగా మార్టూరు గ్రామ పంచాయతీ అవార్డును అనకాపల్లి ఎంపీడీవో ఆశాజ్యోతి, పంచాయితీ కార్యదర్శి శ్రీనివాసరావు అందుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. స్వచ్ఛ హాస్పిటల్ కేటగిరిలో స్వచ్ఛ హాస్పిటల్ గా ఎంపికైన అనకాపల్లి జీవిడి ఆసుపత్రి ఆయుష్ డాక్టర్ లావణ్య రాష్ట్ర ముఖ్యమంత్రి నుంచి ఈ పురస్కారాన్ని అందుకున్నట్లు జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. స్వచ్ఛ హాస్టల్స్ కేటగిరీలో తాండవ ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల పాఠశాలల స్వచ్ఛ హాస్టల్ పురస్కారాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా పాఠశాల హెచ్ఎం విమల కుమారి, సంక్షేమ అధికారి మంగ వేణి అందుకున్నట్లు కలెక్టర్ తెలిపుతూ, అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# రైతు బజార్లో సబ్సిడీ పై ఉల్లిపాయల సరఫరా



**స్టీల్ ప్లాంట్, పెన్ సత్తా, అక్టోబర్ 03:** స్టీల్ ప్లాంట్ రైతు బజార్లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో పేద ప్రజలకు అందుబాటులో ఉండాలని ఉల్లిపాయలను ఒక వ్యక్తి కి రెండు కేజీలు ఉల్లిపాయలను సబ్సిడీ పై అందించే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఒక కేజీకి 35 రూపాయలు రేటు పై పంపిణీ చేయడం అయినది. ఈ సదవకాశాన్ని ప్రజలందరూ కూడా వినియోగించు కోవాలని ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన జనసేన పార్టీ పరవాడ ఇంచార్జ్ పంచకర్ల ప్రసాద్, తెలుగుదేశం పార్టీ నాయకులు, పరవాడ మాజీ జడ్పిటిసి సభ్యులు పయిల జగన్నాధ రావు, పరవాడ మాజీ సర్పంచ్ సిరిపురపు అప్పల నాయుడు, ఈదులపాక బోనంగి మాజీ సర్పంచ్ బొద్ధపు శ్రీను, జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి బుడి రామ గోవింద రావు, తెలుగుదేశం పార్టీ నాయకులు కొల్లి శివ నాగేశ్వరరావు,



రెడ్డి శ్రీనివాసరావు, నాయకులు, వినియోగదారులు పాల్గొనడం జరిగినది.

# జిల్లా పోలీస్ శాఖలో విధుల నిర్వహణకు మరో పోలీసు డాగ్ “చీతా”.

విజయనగరం జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్.

**విజయనగరం, పెన్ సత్తా, అక్టోబర్ 03:** జిల్లా భోగాపురంలో ఎ.ఎస్.ఆర్. ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ ప్రారంభం కావడంతో భద్రత విధుల నిర్వహణ, ముఖ్య వ్యక్తుల భద్రత, గంజాయి అక్రమ రవాణ నియంత్రణకు జిల్లా పోలీసుశాఖ చేపడుతున్న చర్యల్లో పోలీసు డాగ్ చీతా శనివారం నుండి భాగస్వామ్యం అవుతున్నట్లుగా జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ తెలిపారు. ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ మాట్లాడుతూ - పోలీసు డాగ్ చీతా (1సం.) మంగళగిరిలో 10 మసాల శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకొని జిల్లాకు చేరుకుందన్నారు. డచ్ షెపర్డ్ బ్రీడ్ కు చెందిన పోలీసు డాగ్ చీతా ఐ.ఎస్.డబ్ల్యు. ఆధ్వర్యంలో నిర్వహించిన 10 మసాల శిక్షణలో ట్రాకింగ్, నార్కోటిక్ విభాగాల్లో మంచి నైపుణ్యం కనబర్చి, శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకుందన్నారు. పోలీసు డాగ్ చీతా సేవలను ముఖ్య వ్యక్తుల భద్రత, నార్కోటిక్ వస్తువుల అక్రమ రవాణ నియంత్రణకు, నేర పరిశోధనలో నిందితులను ట్రాక్ చేయుటకు వినియోగిస్తామన్నారు. ఇప్పటి వరకు ఉన్న పోలీసు డాగ్స్ కు భిన్నంగా డాగ్ చీతా ట్రాకింగ్, నార్కోటిక్ రెండు విభాగాల్లో సేవలందించనున్నదని జిల్లా ఎస్పీ తెలిపారు. జిల్లాలో ఎయిర్ పోర్టు సేవలు ప్రారంభ మైనందున ఎయిర్ పోర్ట్ ప్రాంగణం తనిఖీల్లో పోలీసు డాగ్ చీతాను వినియోగిస్తామని ఎ.ఆర్.దామోదర్ తెలిపారు. పోలీసు డాగ్ చీతా ఆరోగ్యం, ఫుడ్, వసతి, సంరక్షణ బాధ్యతలను




పర్యవేక్షించేందుకు డాగ్ హ్యాండ్లర్స్ గా ఎఆర్ కానిస్టేబుల్స్ ఎం.శ్రీనివాసరావు, వై.శివాజీ లను నియమించామని దామోదర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ ఎస్పీ పి.సౌమ్యలత, ఎఆర్ అడిషనల్ ఎస్పీ పి.కిరణ్ కుమార్, ఆర్.ఐ.లు ఎన్.గోపాల నాయుడు, ఆర్.రమేష్ కుమార్, పి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# పోలీస్ సిబ్బంది, హోంగార్డుల సంక్షేమమే ధ్యేయం అదనపు ఎస్పీ.

- జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాలతో పోలీస్ సిబ్బందికి హెల్త్ ఇన్సూరెన్స్.
- సంక్షేమ పథకాల పై అవగాహన సదస్సు.
- హాజరైన వివిధ ప్రముఖ బ్యాంకుల ప్రతినిధులు.

**అనకాపల్లి, పెన్ సత్తా, అక్టోబర్ 03:** పోలీస్ సిబ్బంది, హోంగార్డుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని, అత్యవసర అనారోగ్య పరిస్థితుల్లో ఎదురయ్యే భారీ వైద్య ఖర్చుల భారం నుంచి కుటుంబాలకు పూర్తి రక్షణ కల్పించే లక్ష్యంతో అనకాపల్లి జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం వివిధ బ్యాంకులతో కుదుర్చుకున్న ఒప్పందాలు (ఎంఓయూ) పోలీస్ శాలరీ ప్యాకేజీ (పిఎస్పి) ఆధారంగా ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అదనపు ఎస్పీ ఎల్.మోహనరావు మాట్లాడుతూ జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు సిబ్బంది, వారి కుటుంబాల ఆరోగ్య భద్రతకు అత్యధిక ప్రాధాన్యతనిస్తున్నాం. ప్రస్తుత పరిస్థితుల్లో వైద్య చికిత్సల వ్యయం భారీగా పెరిగినందున, సాధారణంగా లభించే వైద్య ఖర్చుల కంటే అదనపు రక్షణ అవసరం ఎంతైనా ఉంది. ఇందుకోసం వివిధ బ్యాంకులు అందిస్తున్న హెల్త్ ఇన్సూరెన్స్, టాప్-అప్ పాలసీలు ఉద్యోగుల కుటుంబాలకు ఎంతగానో ఉపయోగపడతాయి. వీటితో పాటు కేంద్ర ప్రభుత్వ సామాజిక భద్రతా పథకాలైన ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, ప్రధానమంత్రి సురక్షా బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన వంటి పథకాలను ప్రతి ఒక్క సిబ్బంది, హోంగార్డు సద్వినియోగం చేసుకోవాలి అని పిలుపునిచ్చారు. ?ఈ సందర్భంగా ఎస్‌బీఐ, బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్యాంక్ ఆఫ్ బరోడా, యూనియన్ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్ తదితర బ్యాంకుల ప్రతినిధులు హాజరై, పోలీస్ శాలరీ ప్యాకేజీ ద్వారా లభించే హెల్త్ పాలసీలు, ఫ్యామిలీ ఫ్లోటర్ ప్లాన్లు, తక్కువ ప్రీమియంతో అధిక కవరేజీ, క్యాష్‌లెస్ ట్రీట్‌మెంట్ నెట్‌వర్క్ ఆసుపత్రుల వివరాలు, టాప్-అప్ ప్లాన్ల వివరాలను సిబ్బందికి సమగ్రంగా వివరించారు. సిబ్బంది సందేహాలను నివృత్తి చేసి నమోదు ప్రక్రియ పై అవగాహన కల్పించారు. ?ఈ కార్యక్రమంలో డీఎస్పీలు బాబ్జీరావు, రవికుమార్, సీఐలు రామకృష్ణారావు, లక్ష్మి, శ్రీనివాసరావు, రమేష్, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది, హోంగార్డులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.








# గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ కు స్వచ్ఛ భారత్ అవార్డు.

- కలకాలం గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ సేవలు అందించాలి.
- పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత కావాలి.
- ఇంటి దగ్గర ఎవరికి వారే కూరగాయలు పండించు కోవాలి.
- శీతోష్ణస్థితి వేడెక్కి కుండా కృషి చేయాలి.

**విశాఖపట్నం, పెన్ సత్తా, అక్టోబర్ 03**: గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ కు 2026 స్వచ్ఛ భారత్ అవార్డు ను విశాఖపట్నం జిల్లా కలెక్టర్ ఎం అభిషిక్త్ కిషోర్ గాంధీ జయంతి సందర్భంగా అందజేశారు. ప్రధానంగా గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ స్వచ్ఛభారత్ లో భాగంగా 2014 నుండి జీవీఎంసీ తో కలిసి వివిధ అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోంది. జీవీఎంసీ, ఏపీపీసీబీ, కోరమండల్ ఫెర్టిలైజర్స్ తో కలిపి ఈ ఏడాది 8,000 కాటన్ బేగ్ లు విద్యా సంస్థల్లో, రైతులకు పంపిణీ చేసింది. వంటింటి వ్యర్థాలను ఎరువుగా తయారు చేయడం పై శిక్షణ కార్యక్రమాలు నిరంతరంగా నిర్వహిస్తోంది. ఇరవై వేల మందికి మన కూరగాయల తోట లో భాగంగా దేశీయ తెలుపు, నలుపు వంగ, పచ్చిమిర్చి, టమాటా, పసుపు, ఎరుపు బంతినారు పంపిణీ చేయడం జరిగింది. అలాగే వనమాలి గార్డెనర్స్ సొసైటీ కి కూడా కొంత మేర నారు, విత్తనాలు అందజేసింది. జివిఎంసి, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణా మండలితో కలిసి స్వచ్ఛభారత్ అవగాహన కార్యక్రమాలను విద్యాసంస్థల్లో నిర్వహించింది. విద్యారులతో చిత్ర లేఖనం పోటీలు, దేశీయ విత్తనాలతో రాఖీ లు తయారు చేసింది. హరిత యోగాలో భాగంగా ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణా మండలితో కలిసి పండ్ల జాతి మొక్కలు నాటడం జరిగింది. విశాఖపట్నం పోర్ట్ ట్రస్ట్ తో కలిసి 40 వేల పండ్ల జాతి మొక్కలు, 1000 మహాగని చెట్లు ఆదివాసీలతో నాటించడం జరిగింది. హెచ్ పి సి ఎల్ తో కలిసి డ్రాయింగ్ కాంపిటీషన్స్, వ్యాస రచన, వక్తృత్వ పోటీలు నిర్వహించడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ అటవీశాఖ తో కలిసి 2. 5 కోట్లు సీడ్ బాల్స్ తయారు చేయడానికి రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా అధికారులకు, రేంజర్లు, ఇతర సిబ్బందికి శిక్షణ ఇచ్చింది. నేషనల్ గ్రీన్ కార్ప్స్ తో కలిసి రాష్ట్రవ్యాప్తంగా పది జిల్లాలలో నేచర్ వర్క్ షాప్ లు నిర్వహించడం జరిగింది. నేషనల్ గ్రీన్ కార్ప్స్ లోని జిల్లా కోఆర్డినేటర్, గ్రీన్ టీచర్స్ కి ఎకో ఫ్రెండ్లీ లివింగ్ సిస్టం మీద, సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడటం వల్ల అనర్థాల మీద అవగాహన కల్పించడం జరిగింది. దేశీయ విత్తనాలతో రాఖీలు తయారు చేయడం, పెద్ద చెట్లకు రాఖీ లు కట్టి వృక్షాబంధన్ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. అలాగే తాటి పళ్ళు నాటించడం, ఎల్ నినో సూపర్ ఎల్ నినో ల ప్రభావం వల్ల పంటలు పండించే అవకాశం లేదు అని విద్యార్థులు చేత కొండల దగ్గర చిరు ధాన్యాలు జల్లడం ద్వారా పశుపక్ష్యాదులకు ఆహారం అందుబాటులో ఉంచేందుకు అవగాహన కల్పించింది. విశాఖలో 50 విద్యా సంస్థలతో, హెచ్పీసీఎల్ తో, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ తో ఆరు లక్షల సీడ్ బాల్స్ తయారుచేసి కొండల మీద వేయడం జరిగింది. 20,000 పిచ్చుకల కోసం గూళ్ళు ఏర్పాట చేయడం జరిగింది. పశుపక్షాదులకు నీటి కోసం 40 వేల నీటి పాత్రలో ఏర్పాటు చేసింది. ఎన్ సి సి విద్యార్థులకు 1900 మందికి ఎకో ఫ్రెండ్లీ లివింగ్ సిస్టం, స్వచ్ఛ భారత్, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ఇంపేక్ట్ , సీడ్ బాల్స్ తయారీ మీద సబ్బవరం, అరుకు లోయల్లో శిక్షణ ఇవ్వడం జరిగింది, సంకల్ప ఆర్ట్ విలేజ్ లో ప్రకృతి ఆధారిత పంటలు, ఔషధ గుణాలు కలిగిన మొక్కలు, కట్టె గానుగ మీద అవగాహన కల్పించడం విభిన్న విద్యా సంస్థల విద్యార్ధులకు, ఎన్ సి సి క్యాడెట్లకు అవగాహన కల్పించింది గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ.




వీటన్నింటినీ దృష్టిలో తీసుకుని ఈ అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా ని కలకాలం గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ సేవలు అందించాలి అని విశాఖపట్నం జిల్లా కలెక్టర్ ఎం అభిషిక్త్ కిషోర్ పిలుపునిచ్చారు. గాంధీ జయంతి వేడుకల్లో గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ సిరిపురం జంక్షన్ లో చిల్డ్రన్స్ ఎరీనా లో నిర్వహించిన ఎగ్జిబిషన్ ను ఆయన సందర్శించి ఇంటి దగ్గర కూరగాయలు పండించే వారికి గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ తీసుకుని వచ్చిన దేశీయ వంగ, టమాటా, పచ్చి మిరప, బంతి మొక్కల నారు పంపిణీ చేసిన అనంతరం మాట్లాడారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత కావాలి అని కోరారు. ఎవరి ఇంటి దగ్గర వారే కూరగాయలు పండించు కోవాలి అని అన్నారు. శీతోష్ణస్థితి వేడెక్కి కుండా ఉండేందుకు మొక్కలు నాటి పెంచాలని కోరారు.

# ఆసియా మాస్టర్స్ స్విమ్మింగ్ పోటీలకు జి. మధుబాబు.




**పరవాడ, పెన్ సత్తా, అక్టోబర్ 03:** బెంగళూరులో అక్టోబర్ 4 నుంచి 10 వరకు జరగనున్న 2 వ ఆసియా మాస్టర్స్ స్విమ్మింగ్ ఛాంపియన్ షిప్ లో పాల్గొననున్న మధుబాబు. ఆసియా దేశాలకు చెందిన మాస్టర్స్ స్విమ్మింగ్ క్రీడాకారులు పాల్గొనే ఈ పోటీలలో భాగస్వామ్యం కావడం ద్వారా ఆయన అంతర్జాతీయ స్థాయి వేదిక పై తన స్విమ్మింగ్ ప్రతిభను ప్రదర్శించనున్నారు. జి. మధుబాబు గతంలో



రాష్ట్ర, జాతీయ స్థాయి స్విమ్మింగ్ పోటీలలో పాల్గొని పలు పతకాలు సాధించిన అనుభవం కలిగిన క్రీడాకారుడు. స్విమ్మింగ్ క్రీడ పై ఆసక్తి, నిరంతర సాధన, క్రమశిక్షణతో క్రీడారంగంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. క్రీడాకారుడిగా పోటీలలో పాల్గొనడంతో పాటు, పలువురు విద్యార్థులకు స్విమ్మింగ్‌లో శిక్షణ అందిస్తూ వారిని రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలకు సిద్ధం చేయడంలోనూ ఆయన కృషి చేస్తున్నారు. ఆయన శిక్షణలో రాణించి జాతీయ స్థాయిలో విజేతలుగా నిలిచిన శిష్యులు కూడా ఉన్నారు. ఈ నేపథ్యంలో ఆసియా స్థాయి మాస్టర్స్ స్విమ్మింగ్ పోటీలలో పాల్గొనడం మధుబాబు క్రీడా ప్రయాణంలో మరో ముఖ్యమైన ఘట్టంగా నిలవనుంది. ఈ పోటీలలో తన ప్రతిభను చాటుతూ మెరుగైన ప్రదర్శన కనబరిచి, మంచి ఫలితాలు సాధించాలని ఆయన శిష్యులు, క్రీడాభిమానులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు ఆకాంక్షిస్తున్నారు. మధుబాబు ఆసియా స్థాయి స్విమ్మింగ్ పోటీలలో పాల్గొనడం పట్ల సంస్కృతి గ్లోబల్ స్కూల్ చైర్మన్ పి. సూర్య నారాయణ రెడ్డి, డైరెక్టర్ ఉదయ నాగ శ్రీ సీఈఓ కె. నిశాంత్ ప్రిన్సిపాల్ ఎన్. సీతలక్ష్మి ఫిన్ స్విమ్మింగ్ కోచ్ హరినాథ్ రెడ్డి, ఇతర కోచ్ లు ఉపాధ్యాయులు, సిబ్బంది పలువురు హర్షం వ్యక్తం చేశారు. అంతర్జాతీయ స్థాయి పోటీలలో పాల్గొనడం ద్వారా క్రీడాకారులకు తమ ప్రతిభను నిరూపించుకునే అవకాశం లభిస్తుందని, మధుబాబు ఈ పోటీలలో విజయవంతంగా రాణించాలని పలువురు క్రీడాభిమానులు ఆకాంక్షించారు.

# నూకాంబిక ఆలయంలో పారిశుధ్య సిబ్బంది కి సత్కారం.

**అనకాపల్లి, పెన్ సత్తా, అక్టోబర్ 03:** ఉత్తరాంధ్ర ఇలవేల్పు, అనకాపల్లి గవరపాలెంలో వెలిసిన నూకాంబిక అమ్మవారి ఆలయంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలోని ఆలయాలలో నూకాంబిక అమ్మవారి దేవస్థానం నకు స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ లో భాగంగా పరిశుభ్రతలో జిల్లా మొదటి స్థానం నకు అవార్డు వచ్చిన సందర్భముగా ఆలయ మండపంలో శనివారం ఆలయ పారిశుద్ధ్య సిబ్బందికి దేవస్థానం చైర్మన్ పీలా నాగశ్రీను (గొల్ల బాబు), ఆలయ సహా కమిషనర్ యాళ్ళశ్రీధర్ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు సూరే సతీష్, దాడి రవికుమార్,పొలిమేర స్వాతి ఆనంద్, మారిశెట్టి శంకర్రావు, కాంద్రేగుల రాజారావు, మజ్జి జానకి శ్రీనివాసరావు, కొడుకుల శ్రీకాంత్, వద్దాది మంగ, కోనేటి సూర్యలక్ష్మి పైడిరాజు, యర్రవరపు సంతోషి కుమారి నాగేష్, ఆలయ అర్చకులు, దేవస్థానం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# సోమనాథ్ స్వాభిమాన్ యాత్రకు సింహాచలం నుంచి ప్రత్యేక బస్సు



**సింహాచలం, పెన్ సత్తా, అక్టోబర్ 03:** ఆంధ్రప్రదేశ్ దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆంధ్రప్రదేశ్ సోమనాథ్ స్వాభిమాన్ యాత్ర--2026 లో భాగంగా సింహాచలం దేవస్థానం నుంచి ఎంపి కైన భక్తులతో కూడిన ప్రత్యేక బస్సు శనివారం విజయవాడకు బయలుదేరింది. ఈవో జల్లేపల్లి వెంకటరావు ఆదేశాల మేరకు భక్తులకు రవాణా, బస, భోజన సౌకర్యాలను కల్పిస్తూ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బండారు రాంబాబు, ఏఈవో పిల్లా శ్రీనివాసరావు, డీఈ ఇంచార్జీ రామరాజు పర్యవేక్షణలో ఏర్పాట్లు చేశారు. విజయవాడ చేరుకున్న యాత్రికులకు వన్‌టౌన్ లోని సి.వి. రెడ్డి ఛారిటీస్‌లో బస, భోజన వసతి కల్పించారు. అక్టోబర్ 4 న ఉదయం విజయవాడ రైల్వే స్టేషన్‌కు చేరుకున్న అనంతరం ప్రత్యేక రైలులో భక్తులు సోమనాథ్ యాత్రకు బయలుదేరనున్నారు. యాత్రలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లను దేవస్థానం అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు.

# ఐమాక్స్ లైట్లకు శంకుస్థాపన





**మునగపాక, పెన్ సత్తా, అక్టోబర్ 03:** మండలం లోని నాగులపల్లి, కాకరపల్లి, నాగవరం మూడు గ్రామాల్లో శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్, నియోజకవర్గ ప్రగడ నాగేశ్వర రావు ఆదేశాలతో పై త మూడు గ్రామాల్లో శనివారం పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్  నిధులు నుండి మూడు ఐమాక్స్ లైట్లకు శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో మాజీ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దొడ్డి శ్రీనివాసరావు, జనసేన పార్టీ అధ్యక్షులు టెక్కలి పరశురాం, పలమరశెట్టి మురళి, పొలమరశెట్టి నాగు, భీమిశెట్టి సత్యనారాయణ, గోసాల గోవిందరాజు, మల్ల అప్పల నాయుడు, ఓరుగంటి భాస్కర రావు, కోరుమిల్లి రాము, మల్ల రామ సూరి, కొణతాల రమేష్, పోలమర్శెట్టి నూకేష్, రాపేటి శ్రీను, నేలపల్లి రాజు, ఇల్లా రాజు, కొల్లి ముసలి నాయుడు, కాకర రాజు, కళ్యాణ్, పాలిపిన్ని శీను, గనిశెట్టి దేవి, పాలపిన రాము, చొప్ప శీను, పాలిపించిన్న, శ్రీను, తదితరులు శంకుస్థాపనలో పాల్గొన్నారు.

# అంగన్వాడి ఉత్సవం, పోషణ వారోత్సవాలలో చిన్నా.







**పరవాడ, పెన్ సత్తా, అక్టోబర్ 03**: రావాడ పంచాయతీ లో గొల్లగుంట, రేఖవాణిపాలెం, మోటురువాణిపాలెం గ్రామాల్లో అంగన్వాడి సెంటర్స్ లో జరిగే అంగన్వాడి ఉత్సవం, పోషణ వారోత్సవాలు కార్యక్రమం భాగముగా ముఖ్య అతిధిగా వియ్యపు చిన్నా (మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు) పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంరంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆ గ్రామాల్లో ఉన్నా బాలింతలు, గర్భిణీ స్త్రీలు, చిన్న పిల్లలు, కిషోర్ బాలికలకు, ప్రజలు అందరితో మాట్లాడుతా ప్రతీ ఒక్కరూ పోసకహారశీ ప్రోటీన్లు కలిగిన ఆహారాన్ని తినాలి అని, కూరగాయాలు, ఆకుకూరలు, గుడ్లు, చిరుధాన్యాలు తినాలి అని, ఐరన్ కలిగిన ఆహారం తినాలి అని వారికి వియ్యపు చిన్నా తెలియ చేయడం జరిగింది. అక్కడ ఆ అంగన్వాడి సెంటర్స్ లో ప్రజలకు సేవ చేస్తూ వర్క్ చేస్తున్నా టీచర్, హెల్పర్ ను అభినందిస్తూ వారికి వియ్యపు చిన్నా (మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు),జనసేన నాయుకులు, గ్రామ పెద్దలు, గ్రామస్థులు, ప్రజలు అందరూ కలిసి వారికి సన్మానం చేయడం జరిగింది. ఎస్కె. ఫాతిమున్నిసా (గొల్లగుంట టీచర్ ), మొటూరు వరలక్ష్మి (మొటూరు వానిపాలెం టీచర్ ), రేఖా లక్ష్మి (రేఖ వానిపాలెం టీచర్ ) లను సత్కరించారు. ఈ కార్యక్రమంలో మొటూరు హరిబాబు (జనసేన మండల కార్యదర్శి ), మొటూరు సూరిబాబు, ఊడి రాము, రేఖా రామారావు, రేఖా కుళ్ళు బాబు, చుక్క తాతారావు, రేఖా శివా, మొటూరు వెంకట లక్ష్మి, ఎస్కె అమీరున్నిషా, ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

# 3 లక్షల పీఎంఏవై-జి ఇళ్లతో పాటు 3డి హౌసింగ్ పైలట్ ప్రాజెక్ట్కు శ్రీకారం.





**రాష్ట్రానికి 3 లక్షల ఇళ్ల కేటాయింపు.**

**బుర్రిపాలెంలో 100, ఓబులనాయుడుపాలెంలో 70 ఇళ్లతో 3డి హౌసింగ్ ప్రయోగాత్మక ప్రాజెక్ట్.**

**బుర్రిపాలెం సభ వద్ద విలేకరులతో కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని.**

**తెనాలి, పెన్ సత్తా, అక్టోబర్ 03:** గుంటూరు జిల్లా లోని ఆదివారం రెండు కీలక కార్యక్రమాలు జరగనున్నాయని కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. ప్రధానంగా 3 లక్షల పీఎంఏవై-జి ఇళ్ల కేటాయింపు కార్యక్రమంతో పాటు, 3డి హౌసింగ్ పైలట్ ప్రాజెక్ట్కు సంబంధించిన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా డా. పెమ్మసాని చంద్రశేఖర్ పత్రికల వారితో మాట్లాడుతూ
సోషియో ఎకనామిక్ ఇండికేటర్స్ ఆధారంగా రాష్ట్రానికి సుమారు 75 వేల ఇళ్లు వచ్చే అవకాశం ఉండగా, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తో సమన్వయంతో రాష్ట్రానికి 3 లక్షల ఇళ్లను తీసుకురాగలిగామని తెలిపారు. రేపు ఈ ఇళ్లకు సంబంధించిన అధికారిక కేటాయింపు ప్రక్రియను నిర్వహించనున్నట్లు చెప్పారు. అదే విధంగా గ్రామీణ ప్రాంతాల్లో ఆధునిక సాంకేతికతతో గృహ నిర్మాణాన్ని ప్రయోగాత్మకంగా చేపట్టేందుకు 3 డి హౌసింగ్ ప్రాజెక్ట్ను ప్రారంభించనున్నట్లు తెలిపారు. బుర్రిపాలెంలో 100 ఇళ్లు, ఒబులనాయుడుపాలెంలో 70 ఇళ్లతో ఈ ప్రాజెక్టును చేపట్టనున్నామని పేర్కొన్నారు. 3 డి హౌసింగ్లో ప్రభుత్వ సహాయం, లబ్ధిదారుల భాగస్వామ్యం, నిర్మాణ సంస్థల సమన్వయంతో ఎండ్-టు-ఎండ్ హౌసింగ్ మోడల్ను అభివృద్ధి చేయడం తమ లక్ష్యమన్నారు. తక్కువ సమయంలో ఇళ్ల నిర్మాణం పూర్తి చేయడం, లేబర్ ఖర్చులు తగ్గించడం, మెటీరియల్ వేస్టేజ్ను తగ్గించడం వంటి అంశాలను పరిశీలిస్తున్నామని తెలిపారు. స్థానిక భౌగోళిక పరిస్థితులు, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా కంప్యూటర్ ఆధారిత డిజైన్ను రూపొందించి, నిర్మాణం చేపట్టే విధానం పై గత ఏడాదిన్నరగా సిబిఆర్ఐ, స్టార్టప్ సంస్థతో కలిసి పనిచేస్తున్నామని చెప్పారు. ఇప్పటికే ఒక 3 డి ఇంటిని నిర్మించి, అందులో ఎదురైన అంశాలను పరిశీలించి అవసర మైన మార్పులు చేసినట్లు తెలిపారు. ఈ 170 ఇళ్ల ద్వారా 3 డి హౌసింగ్ను ల్యాబ్ స్థాయి నుంచి వాస్తవ నిర్మాణ స్థాయికి తీసుకురావడమే లక్ష్యమని చెప్పారు. ఈ ప్రయోగం విజయవంత మైతే భవిష్యత్తులో ఏ గ్రామంలో నైనా 50--100 ఇళ్లను తక్కువ సమయంలో నిర్మించే విధానాన్ని అభివృద్ధి చేసే అవకాశం ఉంటుందని తెలిపారు. అయితే ఈ ప్రక్రియలో ఎదురయ్యే సాంకేతిక, నిర్మాణపర మైన సవాళ్లను పరిశీలించి ముందుకు వెళ్లాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. రేపు జరగనున్న కార్యక్రమాలకు టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాలను విజయవంతం చేయాలని డా. పెమ్మసాని చంద్రశేఖర్ కోరారు.



# ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుని తక్షణ పరిష్కారానికి చర్యలు.



ఎమ్మెల్యే, బీజేపీ ఫ్లోర్ లీడర్ పి. విష్ణుకుమార్ రాజు.

**విశాఖపట్నం, పెన్ సత్తా, అక్టోబర్ 03:** ఉత్తర నియోజకవర్గంలో ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకునే లక్ష్యంతో నిర్వహిస్తున్న 'వన్ మంత్--వన్ కాన్స్టిట్యూయెన్సీ--వన్ వర్డ్' కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ధర్మానగర్ ప్రాంతంలో జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి తో కలిసి ఎమ్మెల్యే, బీజేపీ ఫ్లోర్ లీడర్ పి. విష్ణుకుమార్ రాజు పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, జాయింట్ కలెక్టర్ ఇంటింటికీ వెళ్లి ప్రజలను నేరుగా కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు తమకు ఎదురవుతున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురాగా, వాటిని ఓపికగా విని సంబంధిత అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. ప్రధానంగా పెన్షన్లు, డ్రైనేజీ కాలువలు, పట్టాల సమస్యలు తదితర అంశాల పై ప్రజలు వినతిపత్రాలు అందజేశారు. ధర్మానగర్తో పాటు జోగారావునగర్ ప్రాంతానికి సంబంధించిన పట్టాల సమస్య పై కూడా వినతిపత్రం అందజేశారు. ఈ సమస్యల పై జాయింట్ కలెక్టర్, ఎమ్మెల్యే స్పందిస్తూ సంబంధిత అధికారులతో తక్షణమే మాట్లాడి, నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పి. విష్ణుకుమార్ రాజు మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా అధికారులను ప్రజల వద్దకే తీసుకువచ్చి సమస్యలను నేరుగా తెలుసుకోవడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ధర్మానగర్ ప్రాంత ప్రజలు తమ సమస్యలను పెద్ద సంఖ్యలో అధికారుల దృష్టికి తీసుకువచ్చారని, ప్రతి వినతిపత్రాన్ని సంబంధిత శాఖలకు పంపించి వాటి పై తగిన చర్యలు తీసుకునేలా అధికారులతో సమన్వయం చేస్తామని తెలిపారు. ముఖ్యంగా పెన్షన్లు, కాలువలు, పట్టాల సమస్యలకు ప్రాధాన్యతనిస్తూ పరిష్కారానికి కృషి చేస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.
జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి కూడా ప్రజల నుంచి స్వీకరించిన వినతిపత్రాలను పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో డీఆర్వో విశ్వేశ్వర నాయుడు, ఆర్డీఓ దిలీప్, నోడల్ ఆఫీసర్ రామకృష్ణ, తహసీల్దార్లు రమేష్, ఎంవీవీ ప్రసాద్, పాత్రుడు, జీవీఎంసీ అధికారులు, రెవెన్యూ సిబ్బంది, పోలీస్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పంచకర్ల రమేష్ బాబు ని కలిసిన గీత 5 సహకులాల ఐక్యవేదిక సభ్యులు.

**పెందుర్తి, పెన్ సత్తా, అక్టోబర్ 03:** జనసేన పార్టీ ఉమ్మడి విశాఖపట్నం రూరల్ జిల్లా అధ్యక్షులు, పెందుర్తి నియోజకవర్గం శాసనసభ సభ్యులు పంచకర్ల రమేష్ బాబు గని మర్యాద పూర్వకంగా కలిసిన గీత 5 సహ కులాల ఐక్యవేదిక కార్యవర్గం సభ్యులు. శనివారం పెందుర్తి నియోజకవర్గం సుజాతనగర్ క్యాంపు కార్యాలయంలో గీత 5 సహకులాల (శెట్టిబలిజ, యాత, శ్రీశయన, గౌడ, ఈడిగ) ఐక్యవేదిక కార్యక్రమంలో భాగంగా పెందుర్తి నియోజకవర్గ శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు ని ఐక్యవేదిక కార్యవర్గ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో జనాభా ప్రాతిపదికన తమ సహకులాల వారికి తగిన ప్రాధాన్యత, రిజర్వేషన్లలో సముచిత స్థానం కల్పించాలని కార్యవర్గం సభ్యులు ఎమ్మెల్యే ని కోరారు. దీని పై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ, తమ వినతిని అధిష్టానం దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గీత ఐక్యవేదిక అధ్యక్షులు సంపంగి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి అప్పారి గిరిబాబు, కన్నారావు, బమ్మిడి రమణ తదితర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



# జీవీఎంసీ 112 వ డివిజన్లో తెలుగుదేశం పార్టీ ఆత్మీయ సమావేశం.




**అనకాపల్లి, పెన్ సత్తా, అక్టోబర్ 03:** పట్టణం లోని నూతనంగా ఏర్పడిన జీవీఎంసీ 112 వ డివిజన్ (పాత 82 వ వార్డు) లో తెలుగుదేశం పార్టీ ఆత్మీయ సమావేశం శనివారం ఘనంగా నిర్వహించారు. 112 వ డివిజన్ టిడిపి ఇన్ఛార్జ్ పోలరపు త్రినాథ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సమావేశంలో టిడిపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు, క్లస్టర్, బూత్ ఏజెంట్లు, యూనిట్ ఇన్ఛార్జ్లు, టిడిపి అనుబంధ సంస్థల కమిటీ సభ్యులు, మహిళా నాయకురాళ్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలరపు త్రినాథ్ మాట్లాడుతూ కార్యకర్తలకు, నాయకులకు పలు కీలక సూచనలు చేశారు. ఓటర్ వెరిఫికేషన్ రానున్న రోజుల్లో రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరూ తమ పరిధి లోని ఓటర్ వెరిఫికేషన్ పక్కాగా పరిశీలించు కోవాలని, ఓటర్ల జాబితాలో ఏవైనా తప్పులు లేదా తేడాలు ఉంటే వెంటనే సరిచేసుకోవాలని సూచించారు. కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యం, కూటమి ప్రభుత్వంలో రానున్న ఎన్నికల్లో అధిష్ఠానం ఎవరికి సీటు కేటాయించినా, వారందరికీ పూర్తి స్థాయిలో సహకరిస్తూ, ఐక్యంగా పనిచేసి గెలిపించు కోవాలని పిలుపునిచ్చారు. సంక్షేమ పథకాల ప్రచారం: కూటమి ప్రభుత్వం ఇప్పటివరకు అమలు చేసిన సంక్షేమ పథకాల లబ్ధిని నేరుగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని, లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి ప్రభుత్వ పథకాల గురించి కలిసికట్టుగా వివరించాలని స్పష్టం చేశారు. పార్టీ బలోపేతానికి, రాబోయే ఎన్నికల్లో విజయం సాధించడానికి నాయకులు, కార్యకర్తలు అంకితభావంతో పనిచేయాలని ఆయన కోరారు.

# గూడుపమ్మ తల్లి దర్శనం నా అదృష్టం

- గూడుపమ్మను దర్శించుకున్న హైకోర్టు ఏజీపీ



**నక్కపల్లి, పెన్ సత్తా అక్టోబరు 03 :** గూడుపమ్మ తల్లి దర్శన భాగ్యం నా అదృష్టంగా భావిస్తున్నానని ఏపీ హైకోర్టు ఏజిపి ఉప్పలపాటి లోవరాజు అన్నారు. మండలంలోని రేబాక గూడుపమ్మతల్లి ఆలయాన్ని శనివారం ఏపీ హైకోర్టు ఏజీపీ (అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్) ఉప్పలపాటి లోవరాజు దర్శించుకున్నారు. ఆలయంలో వున్న అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక కుంకుమ పూజలు చేశారు. ఆలయ ప్రాంగణంలో వున్న అష్టాదశ శక్తిపీఠాల దేవతామూర్తులను కూడా అయన దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో ఆహ్లాదకరమైన వాతావరణం లో పచ్చని వనాల మధ్య అద్భుతమైన ఆలయాన్ని నిర్మించారని ఆయన అభిప్రాయపడ్డారు. అమ్మవారి దర్శనం ఎంతో సంతోషాన్నిచ్చిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ తరపున ఆలయ నిర్వహకులు ఏజీపీ లోవరాజును సత్కరించి, అమ్మవారి చిత్రపటాన్ని బహూకరించారు.

# అబద్ధాల పునాదులపై కూటమి ప్రభుత్వం ఏర్పాటు

- స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి మోసాలను వివరిద్దాం
- ప్రతి గ్రామంలో వైయస్ఆర్సీపీ జెండా ఎగురవేద్దాం
- వైయస్ఆర్సీపీ జోన్--3 ప్రచార విభాగం అధ్యక్షురాలు మైలా రత్నకుమారి పిలుపు



**పెడన, కృష్ణా జిల్లా: పెన్ సత్తా, అక్టోబర్ 03:** 2024 ఎన్నికల్లో అమలుకు సాధ్యం కాని హామీలను ఇచ్చి వాటినే పునాదులుగా చేసుకుని కూటమి పార్టీలు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయని, అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తున్నాయని వైయస్ఆర్సీపీ జోన్--3 ప్రచార విభాగం అధ్యక్షురాలు మైలా రత్నకుమారి ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వ మోసాలను స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజల ముందుకు తీసుకెళ్లి ఎండగడదామని, ప్రతి గ్రామంలో వైయస్ఆర్సీపీ జెండాను ఎగురవేద్దామని పిలుపునిచ్చారు. 2029 ఎన్నికల్లో పెడన ఎమ్మెల్యేగా రాము అన్నను అత్యధిక మెజారిటీతో గెలిపించి, వైయస్ జగన్మోహన్రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకునే లక్ష్యంతో ప్రతి కార్యకర్త సమష్టిగా పనిచేయాలని కోరారు. పెడన నియోజకవర్గ వైయస్ఆర్సీపీ విస్తృతస్థాయి సమావేశం నియోజకవర్గ సమన్వయకర్త ఉప్పాల రమేష్ (రాము) అధ్యక్షతన నిర్వహించారు. స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీ శ్రేణులకు వైయస్ఆర్సీపీ జోన్--3 ప్రచార విభాగం అధ్యక్షురాలు మైలా రత్నకుమారి దిశానిర్దేశం చేశారు. పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేసి, స్థానిక సంస్థల ఎన్నికల్లో వైయస్ఆర్సీపీ అభ్యర్థుల విజయానికి ప్రతి కార్యకర్త సమష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

**అబద్ధాలు, మోసాలతో అధికారంలోకి వచ్చిన కూటమిని ప్రజల్లోకి తీసుకెళ్లాలి**

"గత ఎన్నికల్లో మనం ఎదుర్కొన్న ఓటమి నుంచి ఎన్నో అనుభవాలు నేర్చుకున్నాం. ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికల సమరం మొదలవుతోంది. రెట్టింపు ఉత్సాహంతో పార్టీని బలోపేతం చేసుకుంటూ ముందుకు వెళ్లాలి. కూటమి ప్రభుత్వం అబద్ధాలు, మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చింది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో ఎన్ని అమలు చేశారో ప్రజలకు వివరిద్దాం. వైయస్ జగన్మోహన్రెడ్డి గారి ప్రభుత్వంలో అమలైన సంక్షేమ పథకాలను, ప్రస్తుత పరిస్థితులను ప్రజల ముందు ఉంచాలి. సామాన్య ప్రజలు, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను కూడా ప్రతి గ్రామంలో ప్రజలకు వివరించాలి" అని మైలా రత్నకుమారి అన్నారు.

**ప్రతి గ్రామంలో వైయస్ఆర్సీపీ జెండా ఎగురవేద్దాం**

"స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేస్తున్న ప్రతి వైయస్ఆర్సీపీ అభ్యర్థికి కార్యకర్తలంతా అండగా నిలవాలి. మనలో ఎలాంటి విభేదాలు లేకుండా అందరం కలిసికట్టుగా పనిచేయాలి. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే పార్టీని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేయడానికి పునాది. ప్రతి గ్రామంలో వైయస్ఆర్సీపీ జెండా ఎగురవేయడమే మన లక్ష్యంగా ముందుకు సాగాలి" అని ఆమె పిలుపునిచ్చారు.

**కేసులు, ఒత్తిళ్లకు భయపడకుండా పార్టీ కోసం పనిచేయాలి**

"అధికార పార్టీ నుంచి ఇబ్బందులు, ఒత్తిళ్లు ఎదురయ్యే అవకాశం ఉంది. కార్యకర్తలపై కేసులు పెట్టినా భయపడాల్సిన అవసరం లేదు. ఎలాంటి పరిస్థితులు ఎదురైనా ధైర్యంగా నిలబడాలి. జగనన్న నీతి, నిజాయితీతో కూడిన రాజకీయాలు చేస్తూ ప్రజల కోసం పనిచేశారు. అదే స్ఫూర్తితో స్థానిక సంస్థల ఎన్నికల్లో మన అభ్యర్థులను గెలిపించుకుని పార్టీని మరింత బలోపేతం చేసుకోవాలి" అని మైలా రత్నకుమారి స్పష్టం చేశారు.

**రాము అన్న గెలుపునకు స్థానిక ఎన్నికలు కీలకం**

"స్థానిక సంస్థల ఎన్నికల్లో వైయస్ఆర్సీపీ అభ్యర్థులను గెలిపించుకోవడం ద్వారా పార్టీని బలోపేతం చేయాలి. మన ఎమ్మెల్యే అభ్యర్థిగా ఉప్పాల రాము అన్నను అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవడానికి కూడా ఈ ఎన్నికలు ఎంతో కీలకం. ప్రతి కార్యకర్త ఐక్యంగా పనిచేసి పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలి. జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా చూడాలనే లక్ష్యంతో స్థానిక స్థాయి నుంచే పార్టీని బలోపేతం చేసుకోవాలి" అని మైలా రత్నకుమారి పిలుపునిచ్చారు.

RNI:APTEL/2023/87729
పెన్ సత్తా
ప్రశ్నించడం అందరి హక్కు...
PEN SATTA Telugu Daily
ఆదివారం 4 అక్టోబర్ 2026

## ...తీర్పు తప్పదు!

ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేష్ కుమార్ నేతృత్వంలోని ఎన్నికల సంఘం (ఈసీఐ), ప్రత్యేక సమగ్ర పునఃసమీక్ష (ఎస్ఐఆర్) పూర్తయిన రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టాలని ఆదేశించింది. ఎస్ఐఆర్‌లో ఓటర్ల జాబితా నుంచి "తొలగిపోయిన" అర్హులైన ఓటర్లను, అలాగే యువ, తొలిసారి ఓటు వేయనున్న వారిని నమోదు చేయడమే దీని లక్ష్యం. 20 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఎస్ఐఆర్ పూర్తయినట్టు ఈసీఐ ఇదివరకే ప్రకటించింది, వీటిలో బిహార్, పశ్చిమ బెంగాల్ కూడా ఉన్నాయి. ఈ కార్యక్రమంలో, ఎస్ఐఆర్ తర్వాత ఓటర్ల జాబితాలో తామో, తమ తల్లిదండ్రులో ఉన్నారా? అని అడిగే ప్రశ్నను జులైలో చేర్చిన ఫారం-6 ఇకపై ఉపయోగించరు. ఈ ప్రశ్నకు జవాబిస్తే తప్ప దరఖాస్తు సమర్పించే వీలుండేది కాదు. అలా అనేక అడ్డంకులు సృష్టించిన ఆ ఫారం స్థానంలో, ఇప్పుడు చట్టపరమైన సాదా ఫారం-6నే వాడనున్నారు. బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు) ఇంటింటి సందర్శనల ద్వారా, ఎస్ఐఆర్‌కు ముందు, తర్వాత జాబితాలను పోల్చి తొలగించిన వారిని గుర్తించి, ప్రతి వారం 20-25 మంది చొప్పున నెల రోజుల్లో పరిశీలన పూర్తి చేయాలన్నది లక్ష్యం. నవీకరణ ప్రక్రియ ఇప్పుడు మరింత న్యాయంగా, సమ్మిళితంగా ఉండొచ్చు. కానీ 2026లో ఎన్నికలు జరిగిన రాష్ట్రాల్లో ఎస్ఐఆర్ నిర్వహించిన తీరు అత్యంత దారుణమైనదన్న వాస్తవాన్ని ఇది చెరిపేయలేదు. కొన్ని వర్గాలు, సముదాయాలు, వలసదారులను జాబితాల నుంచి దూరంగా ఉంచేందుకే కమిషన్ పట్టుబట్టినట్టు కనిపించిందని విమర్శకులు ఆరోపిస్తున్నారు, ఆ ఆరోపణలను కమిషన్ ఖండిస్తోంది.

ప్రతిపక్ష కూటమి మహాత్మా గాంధీ జయంతిన ప్రారంభించిన ఆందోళన ఊపందుకుంటున్న తరుణంలో, ఓటర్ల జాబితాల నవీకరణలో ఎత్తిచూపిన అక్రమాలను ఎలా పరిగణించాలో నిర్ణయించాల్సింది ఇప్పటికీ సుప్రీంకోర్టే. ఎన్నికల జాబితాలను క్రమానుగతంగా శుద్ధి చేయాలన్న సూత్రాన్ని ఎవరూ తప్పుపట్టరు. మరణించిన, నివాసం మారిన వారి పేర్లను తొలగించడం, వయసు లేదా నివాసం రీత్యా అర్హత సాధించిన వారిని చేర్చడం ఎన్నికల వ్యవస్థ ఆరోగ్యానికి అవసరమే. ఈ వాదననే ఈసీఐ కూడా వినిపిస్తోంది. అయితే ఈ ప్రక్రియను ఎలా నిర్వహించారన్న దానిపైనే అనేక ప్రశ్నలు తలెత్తాయి. భారత ప్రజాస్వామ్యంలోని ఒక ముఖ్యమైన రాజ్యాంగ విభాగమైన సుప్రీంకోర్టు, మరో రాజ్యాంగ సంస్థ పనితీరుపై తీర్పు చెప్పి సరిదిద్దాల్సిన బాధ్యత ఉంది. ఇప్పటివరకూ ఓటర్లు, ప్రతిపక్ష పార్టీలు వ్యక్తం చేసిన అనుమానాలు, తన తోటి కమిషనర్ల అభ్యంతరాలను సీఈసీ పక్కనపెట్టినట్టు కనిపించడం కలిసి, ఇటీవలి రాష్ట్ర ఎన్నికల నిజాయితీపైనే తీవ్రమైన సందేహాలు కలిగించాయి. ఈవీఎంలపై అనుమానాలు ఇప్పుడు కొంత చల్లబడ్డాయి, రాష్ట్ర ఎన్నికలు నిజంగానే మిశ్రమ ఫలితాలు ఇవ్వడం వల్ల. కానీ ఎస్ఐఆర్ ప్రక్రియపై వచ్చిన విమర్శలు నిజమైన ఫిర్యాదులతో కూడినవే, విధానపరమైన అంశాల్లో అక్రమాలు కూడా విస్తృతంగా ఎత్తిచూపబడ్డాయి. వాస్తవానికి గణాంకాలు కూడా దీనిపై వివాదాస్పదంగానే ఉన్నాయి. ముసాయిదా జాబితాల నుంచి 13 కోట్లకు పైగా పేర్లను తొలగించినట్టు గతంలో నివేదికలు వచ్చాయి. పశ్చిమ బెంగాల్‌లో సుమారు 91 లక్షల మంది ఓటర్లు, ఉత్తరప్రదేశ్‌లో దాదాపు 2.04 కోట్ల పేర్లు ఎస్ఐఆర్ ప్రక్రియలో తొలగించబడ్డాయని సమాచారం.

అయితే, 14 కోట్ల మంది ఓటర్లను, అంటే భారత ఓటర్ల జనాభాలో సుమారు 15 శాతాన్ని జాబితానుంచి తప్పించారని చెప్పడం అతిశయోక్తి కావచ్చు. ఎందుకంటే సుమారు 2.8 కోట్లమంది ఓటర్లు మరణించి ఉండవచ్చు, అంతకు రెట్టింపు సంఖ్యలో ప్రజలు తమ నమోదిత నివాస స్థలంలో అందుబాటులో లేకపోవచ్చు. ఈ వాస్తవాన్ని విస్మరించకూడదు. కానీ అదే సమయంలో, ఎస్ఐఆర్ ప్రక్రియ మౌలికంగానే లోపభూయిష్టమైనది. అది అనుసరించిన అల్గారిథమ్‌లు కొందరిని మినహాయించే దిశలో వంగినట్టు కనిపిస్తున్నాయి, అర్హుడైన ఏ ఓటరూ తన ఓటు హక్కు కోల్పోకూడదన్న సూత్రాన్ని ఇది నెరవేర్చలేకపోయింది. ఈసీ తనకు తానే పొందిన రక్షణ చట్టబద్ధమేనా అన్న కీలక ప్రశ్నతో సహా, సుప్రీంకోర్టు తీర్పు చెప్పాల్సిన అంశాలు చాలా ఉన్నాయి. తన పవిత్రతపై వచ్చే చాలా దాడులను తట్టుకునే ఈసీ సామర్థ్యం కారణంగా ఎన్నికల ప్రక్రియ విశ్వసనీయత భారత ప్రజాస్వామ్యానికి ఒక ప్రత్యేకతగా నిలిచింది. ఎన్నికల ప్రక్రియ అభేద్యతను కాపాడే బాధ్యత అప్పగించిన అధికారుల దుందుడుకు చర్యల వల్ల ఇది దెబ్బతినకూడదు. ఈ విషయంలో ఈసీఐ తన చర్యలను సమర్థించుకుంటుంది, అర్హులను చేర్చే ప్రత్యేక కార్యక్రమం తన నిబద్ధతకు రుజువు అని చెబుతుంది. అయితే నమోదు కార్యక్రమం పశ్చాత్తాపం కాదు, తప్పును సరిదిద్దే ప్రయత్నం మాత్రమే. తొలగించబడిన వారికి మళ్లీ దరఖాస్తు చేసుకునే భారం మోపడం కాకుండా, ఎవరు, ఎందుకు తొలగించారో ప్రతి కేసులోనూ కారణాలు వెల్లడించడం, బాధ్యులను గుర్తించడం కూడా అవసరం. 2027 నుంచి జరగబోయే ఎన్నికలు స్వచ్ఛంగా, పారదర్శకంగా ఉండాలంటే, ఈ విషయంపై సుప్రీంకోర్టు ఎంత త్వరగా తీర్పు ఇస్తే అంత మేలు. ఏ మార్గాన్ని అనుసరించాలో న్యాయస్థానం స్పష్టంగా తేల్చిచెప్పినప్పుడే, భారత ప్రజాస్వామ్యంలో ఓటరు నమ్మకం పునరుద్ధరించబడుతుంది.

ఈ మొత్తం వివాదంలో ఒక విషయం మాత్రం స్పష్టంగా కనిపిస్తోంది. ఓటు హక్కు అనేది పౌరుడికి రాజ్యం ఇచ్చే దయాదాక్షిణ్యం కాదు, అది రాజ్యాంగం కల్పించిన హక్కు. ఆ హక్కును నిరూపించుకునే భారాన్ని పౌరుడిపైనే మోపడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధం. ఎవరైనా ఒక అర్హుడైన ఓటరు తప్పుగా జాబితా నుంచి తొలగించబడితే, అతడు మళ్లీ ఫారాలు నింపుతూ, పత్రాలు సేకరిస్తూ, కార్యాలయాల చుట్టూ తిరగాల్సి రావడం అతడికి జరిగిన అన్యాయానికి అదనపు శిక్షే. ప్రత్యేక నమోదు కార్యక్రమం విజయవంతం కావాలంటే, బీఎల్ఓలకు సరైన శిక్షణ, తగిన సమయం, నిర్దిష్ట జవాబుదారీతనం కల్పించడం తప్పనిసరి. అంతేకాదు, కార్యక్రమం ఫలితాలను పారదర్శకంగా బహిర్గతం చేయాలి. ఎంతమంది తొలగించబడ్డారు, ఎంతమంది చేర్చబడ్డారు, ఎంతమంది దరఖాస్తులు తిరస్కరించబడ్డాయి, ఎందుకు? అన్న వివరాలను ప్రజల ముందుంచినప్పుడే ఈసీఐపై అనుమానాలు తగ్గుతాయి. అప్పటివరకూ, ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని ఒక సరిదిద్దే చర్యగా స్వాగతిస్తూనే, అసలైన జవాబుదారీతనం కోసం సుప్రీంకోర్టు తీర్పు కోసం ఎదురుచూడాల్సిందే.

## సంపాదకీయం

## పనికొచ్చే పలుకు



## గురి తప్పితే.. గెలుపు దూరమే!

"నేలపై తొమ్మిది కుందేళ్లు పరిగెడుతున్నాయి.. వాటిలో ఒకదానిని పట్టుకోవాలనుకుంటే, కేవలం ఆ ఒక్క కుందేలుపైనే దృష్టి పెట్టండి. అంతేతప్ప ఎగిరే ప్రతి కుందేలు వెనుక పరుగెత్తకండి." ప్రపంచప్రసిద్ధ ఈ-కామర్స్ దిగ్గజం 'అలీబాబా' వ్యవస్థాపకుడు జాక్ మా తరచూ చెప్పే ఈ మాటలు వ్యాపార ప్రపంచంలోనే కాకుండా ప్రతి ఒక్కరి జీవితానికి దిశానిర్దేశం చేస్తాయి. ఈ ఉదాహరణకు జాక్ మా ఒక అద్భుతమైన ముగింపునిచ్చారు. "కుందేలు దొరకడం లేదని చెప్పి దానిని మార్చడానికి ప్రయత్నించకండి. ఆ కుందేలును పట్టుకునే వరకు మిమ్మల్ని మీరు మార్చుకోండి" అని స్పష్టం చేశారు.

వ్యాపారంలో లేదా వ్యక్తిగత లక్ష్యాల సాధనలో చాలామంది ఒకేసారి అనేక ఆకర్షణీయమైన అవకాశాల వెనక పడతారు. కానీ ఒకేసారి రెండు మూడు లక్ష్యాల వైపు అడుగులు వేస్తే శక్తి, సమయం, వనరులు విడిపోయి చివరకు దేన్నీ సాధించలేరు. విజయానికి కావాల్సింది సరైన ఏకాగ్రత. ఒక లక్ష్యాన్ని ఎంచుకున్నాక, దాన్ని సాధించే వరకు మిగతా ఏ ఆకర్షణలకూ లొంగకుండా ఉండటమే నిజమైన క్రమశిక్షణ. ఒకవేళ ఆ లక్ష్యాన్ని చేరుకోవడం కష్టంగా అనిపిస్తే, గమ్యాన్ని మార్చడం కంటే మన వ్యూహాలను, నైపుణ్యాలను మెరుగుపరుచుకోవడమే సరైన మార్గం.

జాక్ మా చెప్పిన ఈ కుందేలు కథ నేటి డిజిటల్ యుగంలో వ్యాపారవేత్తలకు, ఇన్వెస్టర్లకు, ఉద్యోగులకు ఎంతో అవసరం.

స్టార్టప్‌లు -ఏఐ ట్రెండ్ గందరగోళం: ప్రస్తుతం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) హవా నడుస్తోంది. దీనితో పలు నూతన కంపెనీలు తమ అసలు లక్ష్యాన్ని పక్కనపెట్టి, ప్రచారంలో ఉన్న ఏఐ ట్రెండ్ వెనక పరుగులు తీస్తున్నాయి. తమ వినియోగదారుల ప్రాథమిక సమస్యకు పరిష్కారం చూపడం (ఒక కుందేలును పట్టుకోవడం) మానేసి, బజ్ వర్డ్స్ వెనకపడి నిధులు వృథా చేసుకుంటున్నాయి.

ఇన్వెస్టర్లు - 'హాట్ ట్రెండ్స్' ఉచ్చు: వ్యక్తిగత పెట్టుబడుల విషయంలో చాలామంది రోజుకో కొత్త అసెట్‌వైపు ఆకర్షితులవుతారు. క్రిప్టో, మీమ్ స్టాక్స్, స్పెక్యులేటివ్ షేర్లు అంటూ ఒకదాని నుంచి మరొకదానికి మారడం వల్ల తీవ్ర నష్టాలు చవిచూస్తారు. అదే ఒకే స్పష్టమైన వ్యూహానికి కట్టుబడి క్రమశిక్షణతో పెట్టుబడి పెట్టేవారే మార్కెట్లలో సుదీర్ఘకాలం నిలదొక్కుకుంటారు.

కెరీర్ -నైపుణ్యాల అధిక భారం: ఉద్యోగ ప్రపంచంలో నేడు రోజుకో కొత్త కోర్సు అందుబాటులోకి వస్తోంది. కొద్దిరోజులు కోడింగ్, ఆ వెంటనే ప్రాంప్ట్ ఇంజనీరింగ్, ఆపై డిజైనింగ్ అంటూ ప్రతిదానిపై కొద్దికొద్దిగా దృష్టి పెట్టడం వల్ల ఏ రంగానికీ న్యాయం చేయలేరు. ఏదోక నిర్దిష్ట విభాగంలో పూర్తిస్థాయి నైపుణ్యం సాధించిన వారికే మార్కెట్లో అత్యధిక ప్రాధాన్యముంటుంది.

ఈ సిద్ధాంతం ఎక్కడ పుట్టింది?

2000వ సంవత్సరం ప్రారంభంలో 'డాట్-కామ్ బబుల్' కుప్పకూలిన వేళ అలీబాబా తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంది. ఆ సమయంలో సంస్థను గట్టెక్కించడానికి జాక్ మా ఇతర ఉప వ్యాపారాలన్నింటినీ నిలిపివేసి, కేవలం బి2బి ఈ-కామర్స్‌పైనే పూర్తి దృష్టి సారించారు. ఆ సమయంలోనే తన ఉద్యోగులకు ఈ కుందేలు ఉదాహరణను పదేపదే చెప్పారు. "ఒక వ్యాపారవేత్త చేసే అతిపెద్ద పొరపాటు ఏకకాలంలో పలు అవకాశాలను పట్టుకోవడమే. లభించే ప్రతి అవకాశాన్ని ఒడిసిపట్టుకోవడం కాకుండా, సరైనదాన్ని ఎంచుకుని మిగతావాటికి 'నో' చెప్పడమే సీఈఓ నిజమైన బాధ్యత" అని విశ్వసించారు. ఆ తర్వాత చైనాలోని ప్రముఖ రియాలిటీ షో 'విన్ ఇన్ చైనా'లో జడ్జిగా వ్యవహరించినప్పుడు కూడా ఈ సూత్రాన్ని నవ పారిశ్రామికవేత్తలకు నూరిపోశారు.

# ఉద్యాన హబ్‌కు మేధో దన్ను..

కరవు నేలగా ముద్రపడిన రాయలసీమ ఇప్పుడు దేశానికే 'పండ్ల గిన్నె'గా మారే దిశగా తొలి అడుగు వేసింది. అక్టోబర్ 2న మదనపల్లెలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, రిలయన్స్ ఇండస్ట్రీస్ ప్రతినిధి అనంత్ అంబానీ కలిసి ఇండియన్ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ (ఐఎసఏ)కు శంకుస్థాపన చేశారు. ఇది కేవలం విద్యా సంస్థ ప్రారంభోత్సవం కాదు. రూ.లక్ష కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన 'గ్లోబల్ హార్టికల్చర్ హబ్ -రాయలసీమ రైజింగ' బృహత్ ప్రణాళికకు మేధో కేంద్రంగా నిలవబోయే సంస్థ. నిమ్మనపల్లె మండలం రామిరెడ్డిపల్లెలో రానున్న ఐఎసఏను ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్‌బీ) తరహాలో తీర్చిదిద్దాలన్నది కూటమి ప్రభుత్వ సంకల్పం. రిలయన్స్ భాగస్వామ్యంతో ప్రభుత్వ-ప్రైవేటు భాగస్వామ్య పద్ధతిలో రూపుదిద్దుకునే ఈ సంస్థ డిజిటల్ వ్యవసాయం, కచ్చిత సేద్యం, పంటల పర్యవేక్షణ, స్మార్ట్ నీటిపారుదల, మార్కెట్ సమాచార విశ్లేషణవంటి అంశాలపై పరిశోధన, శిక్షణ అందించనుంది. డిమాండ్‌కు తగ్గట్టుగా పంటలు వేయడంపై రైతులకు సలహాలివ్వడం, వ్యవసాయ అంకుర సంస్థలకు ఇంక్యుబేషన్ కేంద్రాలను అందుబాటులోకి తేవడం దీని లక్ష్యాలు. ఇంతకాలం ప్రయోగశాలలకూ విశ్వవిద్యాలయాలకూ పరిమితమైన విజ్ఞానం పొలం గట్టుకు చేరాలన్నదే ఈ ఆలోచనలోని అసలు సారం. ఇక ప్రభుత్వ లక్ష్యాల విషయానికొస్తే, 'విత్తనం నుంచి ఎగుమతి వరకు' అనే సమగ్ర దృక్పథంతో ఉత్పత్తి, నీటిపారుదల, రహదారులు, నిల్వ, ప్రాసెసింగ్, మార్కెటింగ్‌ను ఒకే గొలుసుగా అనుసంధానించడం ప్రధానం. ఆరు నెలలపాటు వివిధ శాఖలతో, కేంద్రంతో చర్చించి ఈ ప్రణాళికను రూపొందించినట్టు ప్రభుత్వం చెబుతోంది. అయితే ఐఎసఏకు ప్రత్యేకంగా ఎంత బడ్జెట్ కేటాయించారన్నది ఇప్పటివరకు అధికారికంగా వెల్లడికాలేదు. ఆ సంస్థ ఒక్కటే కాకుండా మొత్తం హబ్ కోసం రూ.లక్ష కోట్లు అంచనా వేశారు. ఇందులో ప్రభుత్వ వాటా రూ.40,352 కోట్లు కాగా, ప్రైవేటు రంగంనుంచి సుమారు రూ.60 వేల కోట్లు సమీకరించాలన్నది ఆశయం. ప్రభుత్వ వ్యయంలో రూ.20,884 కోట్లు నీటిపారుదలకు, సుమారు రూ.15 వేల కోట్లు ఉద్యానాభివృద్ధికి, రూ.4,562 కోట్లు రహదారులకు వెచ్చించనున్నారు. అంటే ఐఎసఏ ఒంటరి ప్రయత్నం కాదు; నీరు, రోడ్డు, పెట్టుబడి, పరిశోధన అనే నాలుగు స్తంభాల మీద నిలిచే నిర్మాణంలో ఒక కీలక భాగం. ఈ సమన్వయమే ప్రాజెక్టుకు బలం. గతంలో ఎన్నో పథకాలు కాగితాల మీద అద్భుతంగా కనిపించినా, నీరు ఒకచోట, మార్కెట్ మరోచోట ఉండటంతో రైతుకు చేరలేదు. ఈసారి ఆ ఖాళీలను పూడ్చే ప్రయత్నం తాజాగా మొదలైంది.



ఈ ప్రాజెక్టు రాష్ట్రానికి, రైతులకు ఏ మేరకు మేలు చేస్తుందో గణాంకాలే చెబుతున్నాయి. పది జిల్లాల్లోని 303 మండలాల పరిధిలో 5,869 గ్రామాలను కలుపుతూ 201 క్లస్టర్లలో పనులు జరుగుతాయి. ప్రస్తుతం 8.41 లక్షల హెక్టార్లుగా ఉన్న ఉద్యాన పంటల విస్తీర్ణాన్ని మరో 6 లక్షల హెక్టార్లు పెంచి 14.41 లక్షల హెక్టార్లకు చేర్చాలన్నది లక్ష్యం. ఉత్పత్తిని 222 లక్షల మెట్రిక్ టన్నులనుంచి 435 లక్షల టన్నులకు, దాదాపు రెట్టింపు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. దీనికోసం అదనంగా 9 లక్షల ఎకరాల ఆయకట్టు సృష్టించి, మరో 4.3 లక్షల ఎకరాల్లో సాగునీటి సౌకర్యాన్ని స్థిరీకరించనున్నారు. నీటి భరోసా లేకుండా విస్తీర్ణం పెంచడం సాధ్యం కాదు కాబట్టి, సాగునీటికి పెద్దపీట వేయడం సరైన ప్రాధాన్యమే. మామిడి, అరటి, టమాటా, దానిమ్మ, డ్రాగన్ ఫ్రూట్, అవకాడో, బెర్రీల వంటి పంటలకు ప్రత్యేక ప్రోత్సాహం లభించనుంది. ఇందులో సంప్రదాయ పంటలతోపాటు అధిక విలువగల కొత్త పంటలుండటం గమనించదగ్గ అంశం. ఇక్కడే ఐఎసఏ పాత్ర కీలకమవుతుంది. ఏ నేలకు ఏ పంట సరిపోతుంది, ఏ ఏడాది ఏ పంటకు గిరాకీ ఉంటుంది, ఎంత నీటితో ఎంత దిగుబడి సాధ్యమనే అంశాలపై శాస్త్రీయ సమాచారం రైతుకు అందితే నష్టభయం తగ్గుతుంది. టమాటా ధరల పతనం, మామిడి గిట్టుబాటు సంక్షోభం వంటివి ఈ ప్రాంత రైతులకు కొత్త కాదు. మార్కెట్ విశ్లేషణ, ముందస్తు అంచనాలు అందుబాటులోకి వస్తే ఇలాంటి ఒడుదొడుకులను కొంతవరకు అధిగమించవచ్చు. రైతు ఉత్పత్తిదారుల సంఘాలను ప్రాసెసింగ్ యూనిట్లతో అనుసంధానించే ప్రతిపాదన కూడా ఆహ్వానించదగ్గది. ఎందుకంటే రైతుకు దక్కే ధరలో సింహభాగం పొలం బయటే, అంటే నిల్వ, శుద్ధి, ఎగుమతిలోనే నిర్ణయమవుతుంది. కాలపరిమితి చూస్తే, హబ్‌ను 2026 ఆగస్టునుంచి 2029 జూలై వరకు మూడు దశల్లో పూర్తి చేయాలని ప్రణాళిక. మొదటి దశలో 2027 జూలై నాటికి సుమారు రూ.12,066 కోట్లతో జలాశయాలు, ఎత్తిపోతలు, చెరువుల పనులు పూర్తి చేసి 72 క్లస్టర్లలో కార్యకలాపాలు ప్రారంభించాలన్నది లక్ష్యం. ఐఎసఏ నిర్మాణ గడువు, తరగతులు ఎప్పుడు మొదలవుతాయన్న వివరాలపై మాత్రం స్పష్టత రావాల్సి ఉంది.

అయితే ఆశలు ఫలించాలంటే అమలులో క్రమశిక్షణ, పారదర్శకత అవసరం. లక్ష కోట్ల ప్రణాళికలో ఆరు పదులకు పైగా వాటా ప్రైవేటు రంగంనుంచి రావాలి. ఆ పెట్టుబడులు ఏ మేరకు వస్తాయన్నదే ప్రాజెక్టు విజయానికి గీటురాయి. అలాగే సాగునీటి ప్రాజెక్టుల పూర్తిలో జరిగే జాప్యాలు, భూసేకరణ సమస్యలు గతంలో అనేక పథకాలను దెబ్బతీశాయి. ఈ అనుభవాలను దృష్టిలో ఉంచుకుని నిర్దిష్టమైన గడువులు, పురోగతి నివేదికలు, బహిరంగ సమీక్షలు ఏర్పాటు చేయడం ప్రభుత్వ బాధ్యత. ఐఎసఏ విషయంలో కూడా కోర్సుల స్వరూపం, ఫీజులు, ప్రవేశ విధానం, అలాగే సంస్థ ఫలితాలు సామాన్య రైతుకు నిజంగా చేరే యంత్రాంగంపై ముందుగానే స్పష్టత ఇవ్వాలి. ఐఎస్‌బీ తరహా సంస్థ కేవలం ఉన్నత వర్గాల మేనేజ్‌మెంట్ కేంద్రంగా మిగిలిపోకుండా, చిన్న, సన్నకారు రైతులకు ఉపయోగపడేలా క్షేత్రస్థాయి శిక్షణ, ప్రదర్శన క్షేత్రాలు, స్థానిక భాషలో సలహా సేవలు అందించాలి. ఉద్యాన పంటల భవిష్యత్ స్వరూపం ఈ ప్రయత్నాల మీదే ఆధారపడి ఉంది. అన్నీ అనుకున్నట్టు సాగితే, సీమ జిల్లాలు కేవలం పండ్లు పండించే ప్రాంతంగా కాకుండా, ప్రాసెసింగ్, ప్యాకేజింగ్, శీతల గిడ్డంగులు, ఎగుమతులతో కూడిన పూర్తిస్థాయి ఉద్యాన పరిశ్రమ కేంద్రంగా ఎదుగుతాయి. అది వలసలను తగ్గించి, గ్రామీణ యువతకు స్థానికంగానే ఉపాధి కల్పించే అవకాశం ఉంది. బిందుసేద్యం, డ్రోన్లు, ఉపగ్రహ ఆధారిత పంట పర్యవేక్షణ సాధారణమై, రైతు ఇప్పటి కంటే తక్కువ నీటితో ఎక్కువ ఆదాయం పొందే రోజులు రావచ్చు. అందుకే ఈ శంకుస్థాపనను ఒక ఫలకావిష్కరణగా కాకుండా ఒక బాధ్యత ప్రారంభంగా చూడాలి. నేల, నీరు, నైపుణ్యం, మార్కెట్ ఈ నాలుగూ ఒకే తాటిపైకి వస్తే రాయలసీమ కరవు చరిత్రను పండ్ల తోటల చరిత్ర అధిగమిస్తుంది. ఆ స్వప్నం సాకారం కావాలంటే మాటలకన్నా చేతలే మాట్లాడాలి! ■



ఎంత సంపాదించినా, వ్యాపారాన్ని ఎంతగా విస్తరించినా, ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకున్నా.. ఇంకా ఏమీ సాధించలేదనే భావన మనసులో ఉంటుంది. ఒక లక్ష్యాన్ని పూర్తి చేయగానే, మెదడు కొత్త లక్ష్యాన్ని ఎంచుకుని ఒత్తిడికి గురిచేస్తుంది. అతి పెద్ద ఆశయాల వల్ల కలిగే సమస్య ఇదే. అందుకే కాసేపు ప్రశాంతంగా ఉండి, ఇప్పటివరకు సాధించిన విజయాలను గుర్తించి సంతోషించడం కూడా ఎంతో ముఖ్యం. లక్ష్యాల కోసం మనశ్శాంతిని కోల్పోకుండా.. సాధించాలనే తపనకు, సాధించిన దాన్ని ఆస్వాదించే ఆనందానికి మధ్య సమతుల్యతే అసలైన విజయం.

-మహాదేవ

## వింతల్లో వింతలు

## బీఫ్ ధరల దెబ్బకు బార్బీక్యూ షాప్ షాక్!





టెక్సాస్‌లో బీఫ్ ధరలు మండిపోతుండటంతో ఓ బార్బీక్యూ రెస్టారెంట్ యజమాని ఏకంగా మెనూకే 'కత్తెర' వేశాడు. సింటన్‌లోని 'బటర్స్ బార్బీక్యూ' యజమాని ప్రకారం.. మొత్తం కిరాణా ఖర్చులో 70 శాతానికి పైగా బ్రిస్కెట్‌కే ఖర్చవుతోందట! దీంతో రుచికరమైన బార్బీక్యూ కంటే బిల్లే భయపెడుతోంది. చివరకు వ్యాపారాన్ని కాపాడుకోవాలంటే బ్రిస్కెట్‌కు గుడ్‌బై చెప్పడం తప్ప మరో మార్గం లేదని నిర్ణయించుకున్నారు. "కష్టమర్లకు మాంసం వడ్డిస్తున్నాం.. కానీ బీఫ్ ధరలు మాత్రం మా రెస్టారెంట్‌నే మింగేస్తున్నాయి" అన్నట్టుగా మారింది పరిస్థితి!

# హాకీ కిరీటం మనదే

## ఫైనల్లో 5-1తో మలేషియాపై విక్టరీ 2028 ఒలింపిక్ బెర్తు కైవసం

**కాకమిగహరా (జపాన్):** పురుషుల హాకీలో అద్భుత ఆటను కొనసాగించిన డిఫెండింగ్ చాంపియన్ భారత్ తన స్వర్ణ పతకాన్ని నిలబెట్టుకుంది. వరుసగా రెండోసారి ఆసియాడ్ చాంపియన్‌గా నిలిచి ఒలింపిక్ బెర్త్ కూడా అందుకుంది.ఒకే ఎడిషన్ ఆసియా గేమ్స్‌లో భారత పురుషుల, మహిళల జట్లు స్వర్ణాలు నెగ్గి కొత్త చరిత్ర సృష్టించాయి. శనివారం జరిగిన ఏకపక్ష తుదిపోరులో భారత ఆటగాళ్లు 5–1తో మలేషియాను చిత్తు చేశారు. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ 11, 57వ నిమిషాల్లో రెండు గోల్స్‌తో జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఆట ప్రారంభంలో మలేషియా పోటీ ఇచ్చేందుకు ప్రయత్నించినప్పటికీ భారత్ క్రమంగా తన ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. జుగ్‌రాజ్ సింగ్ (24వ ని), హార్దిక్ సింగ్ (42వ ని), షీలానంద్ లక్రా (54వ ని) క్రమ తప్పకుండా గోల్స్ చేశారు. మలేసియా తరఫున ఏకైక 14వ నిమిషంలోసిల్వేరియస్ చేశాడు. కాగా, ఆసియా క్రీడల చరిత్రలో పాకిస్థాన్ తర్వాత వరుసగా రెండుసార్లు స్వర్ణం సాధించిన రెండో దేశంగా భారత్ నిలిచింది. అలాగే ఆసియాడ్‌లో రెండు పసిడి పతకాలు అందించిన తొలి కెప్టెన్‌గా హర్మన్‌ప్రీత్ సింగ్ రికార్డుకెక్కాడు. ఓవరాల్‌గా




ఆసియాడ్‌లో భారత్‌కు ఇది ఐదో పసిడి పతకం. ఇక, హర్మన్‌ప్రీత్ ఈ టోర్నీలో అత్యధిక గోల్స్ (12) చేసిన ఆటగాడిగా నిలిచాడు.

# ప్రణవి పసిడి చరిత్ర



యువ గోల్ఫర్, మైసూర్ అమ్మాయి ప్రణవి శరత్ ఉర్స్ భారత్‌కు అనూహ్య పతకం అందించింది. ఆసియా గేమ్స్ గోల్ఫ్ వ్యక్తిగత విభాగంలో పసిడి పతకం గెలిచిన దేశ తొలి మహిళా గోల్ఫర్‌గా చరిత్రకెక్కింది. 23 ఏండ్ల ప్రణవి మహిళల టీమ్ ఈవెంట్‌లో సిల్వర్ మెడల్‌తోనూ మెరిసింది. శనివారం ముగిసిన వ్యక్తిగత విభాగం ఫైనల్లో ఆమె అగ్రస్థానం అందుకుంది. నాలుగు రోజుల ఆట ముగిసేసరికి 15–అండర్ 265 స్కోరుతో టాప్ ప్లేస్‌తో గోల్డ్ అందుకుంది.

2002లో పురుషుల విభాగంలో శివ్ కపూర్ స్వర్ణం నెగ్గిన తర్వాత ఆసియాడ్ వ్యక్తిగత గోల్ఫ్‌లో భారత్ పసిడి పతకం దక్కడం ఇదే తొలిసారి. అనంతరం మహిళల జట్టుకు ప్రణవి రజతం అందించింది. ప్రణవి, అదితి అశోక్, దీక్షా దాగర్‌తో కూడిన భారత్ 546 పాయింట్ల ఓవరాల్ స్కోరుతో రెండో స్థానంలో నిలిచింది. ఆసియాడ్ చరిత్రలో భారత మహిళల గోల్ఫ్ జట్టుకు ఇది అత్యుత్తమ ప్రదర్శన కావడం విశేషం.

# స్పోర్ట్స్

## హోప్ శతకం.. విండీస్ విజయం



**చండీగఢ్:** భారత్ చేతిలో వెస్టిండీస్ జట్టు వైట్‌వాష్ తప్పించుకుంది. షై హోప్ (162 నాటౌట్) భారీ శతకంతో విజృంభించడంతో శనివారం జరిగిన మూడో, చివరి వన్డేలో 5 వికెట్లతో టీమిండియాను ఓడించింది. ఫలితంగా సిరీస్‌ను స్వీప్ చేయలేకపోయిన భారత్ 2–1తో సరిపెట్టుకుంది. హోప్ మెరుపులతో భారత్ ఇచ్చిన 352 పరుగుల లక్ష్యాన్ని విండీస్ 48.2 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి ఛేదించింది. జంగూ (67), కీమో పాల్ (44) రాణించారు.తొలుత భారత్ 50 ఓవర్లలో 351/7 చేసింది.కేఎల్ రాహుల్ (129 నాటౌట్) సెంచరీ కొట్టగా..రోహిత్ శర్మ (92), రుతురాజ్ (57) కూడా సత్తా చాటారు. హోప్‌కు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్, గిల్‌కు ప్లేయర్ ఆఫ్ ద సిరీస్ అవార్డులు దక్కాయి. ఇరు జట్ల మధ్య ఐదు టీ20ల సిరీస్‌లో తొలి పోరు మంగళవారం లక్నోలో జరుగుతుంది.

## కుంకుమ్ కేక

**రికర్వ్ వ్యక్తిగత విభాగంలో భారత్‌కు తొలి స్వర్ణం**

**ఒలింపిక్ బెర్తు సొంతం**



**నగోయా:** ఆర్చరీ పోటీల ఆఖరి రోజూ భారత్ పసిడి మోత మోగించింది. 17 ఏండ్ల యువ సంచలనం కుంకుమ్ మొహొద్ ఆసియాడ్ చరిత్రలో మహిళల రికర్వ్ వ్యక్తిగత విభాగంలో పసిడి పతకం గెలిచిన భారత తొలి ఆర్చర్‌గా రికార్డు నెలకొల్పింది. ఉత్కంఠగా సాగి షూటాఫ్‌కు దారితీసిన ఫైనల్లో ఈ మహారాష్ట్ర టీనేజర్ 6–5తో దక్షిణ కొరియా టాప్ ఆర్చర్ ఓహ్ యెజిన్‌పై అద్భుత విజయం సాధించి 2028 లాస్ ఏంజెల్స్ ఒలింపిక్స్ బెర్తు కూడా దక్కించుకుంది. స్వర్ణ పతక పోరుకు చేరే క్రమంలో కుంకుమ్ వరల్డ్ బెస్ట్ ఆర్చర్లను మట్టికరిపించింది. క్వార్టర్ ఫైనల్లో 6–4తో ప్రస్తుత ప్రపంచ చాంపియన్ కంగ్ చేయాంగ్ (దక్షిణ కొరియా)ను, సెమీఫైనల్లో 6–2తో మాజీ ప్రపంచ నంబర్ వన్ జు యింగ్ యా (చైనా)ను చిత్తు చేసింది. ఈ ఆసియాడ్‌లో కుంకుమ్‌కు ఇది మూడో పతకం కావడం విశేషం. మహిళల టీమ్ ఈవెంట్‌లో గోల్డ్, మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో రజతం గెలిచింది. మరో పురుషుల రికర్వ్ వ్యక్తిగత విభాగంలో భారత ఆటగాడు నీరజ్ చౌహాన్ కాంస్యం గెలిచాడు. కాంస్య పతక పోరులో 6–4తో ఏపీ కుర్రాడు, టాప్ సీడ్ బొమ్మదేవర ధీరజ్‌కు షాకిచ్చాడు. ఆసియాడ్ ఆర్చరీని భారత్ 5 స్వర్ణాలు సహా 9 పతకాలతో అగ్రస్థానంతో ముగించింది.



# దసరా బరిలో జైలర్ 2 & రణబాలి ప్రమోషనల్ స్ట్రాటజీ!





దసరా పండుగ అత్యంత ఆసక్తికరంగా మారబోతోంది. పండుగ వాతావరణంలో సూపర్‌స్టార్ రజినీకాంత్ నటిస్తున్న -జైలర్ 2-, విజయ్ దేవరకొండ - రష్మిక మందన్న జంటగా తెరకెక్కుతోన్న -రణబాలి- చిత్రాలు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. రెండు చిత్రాలు దసరా కానుకగా ఒక్క రోజు గ్యాప్ లోనే విడుదలవుతుండటంతో సన్నివేశం ఆసక్తికరంగా మారుతోంది.

నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న -జైలర్ 2- ( అక్టోబర్15) పై ఇప్పటికే భారీ హైప్ నెలకొంది. మొదటి భాగంలో టైగర్ ముత్తువేల్ పాండ్యన్‌గా రజినీకాంత్ చూపించిన పవర్ ఫుల్ యాక్షన్ అండ్ మేనరిజమ్స్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. దీంతో సీక్వెల్‌లో రజినీకాంత్ పాత్ర ఎలా ఉండబోతోంది? యాక్షన్ ఎపిసోడ్స్ ఏ స్థాయిలో తెరకెక్కించారనే విషయంపై అభిమానుల్లో ఉత్కంఠ నెలకొంది.మరోవైపు విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న నటిస్తోన్న -రణబాలి-( అక్టోబర్ 16) చిత్రం కూడా అదే రేంజ్‌లో అంచనాలను పెంచేస్తోంది. రాహుల్ సాంకృత్యన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న పాన్-ఇండియా పీరియాడికల్ యాక్షన్ డ్రామా స్వాతంత్ర్యానికి పూర్వం జరిగిన కొన్ని చీకటి అధ్యాయాలు, యదార్థ సంఘటనల ఆధారంగా రూపుదిద్దుకుంటోంది.అయితే ఈ రెండు చిత్రాల ప్రమోషన్స్ కోసం ఎంచుకున్న వినూత్న వ్యూహం ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. రెండు చిత్రబృందాలు టీజర్లు, ట్రైలర్లతో పాటు మేకింగ్ డాక్యుమెంటరీల ద్వారా ప్రమోషన్లు నిర్వహించే ఒకే రకమైన స్ట్రాటజీని ఫాలో అవుతున్నాయి. ఇప్పటికే -జైలర్ 2- టీమ్ -జైలర్ 2 అన్‌లాక్డ్- పేరుతో విడుదల చేసిన స్పెషల్ డాక్యుమెంటరీ యూట్యూబ్‌లో ట్రెండింగ్‌లో నిలవగా.. -రణబాలి- బృందం కూడా ఏకంగా నాలుగు ఎపిసోడ్ల భారీ మేకింగ్ డాక్యుమెంటరీ సిరీస్‌ను విడుదల చేసేందుకు సిద్ధమవుతోంది.సినిమా వెనుక ఉన్న కష్టం, టెక్నికల్ విలువలు, లొకేషన్లు , నటీనటుల శ్రమను డాక్యుమెంటరీ రూపంలో నేరుగా ప్రేక్షకులకు చూపించడం వల్ల సినిమాపై మరింత కనెక్టివిటీ, విశ్వసనీయత పెరుగుతాయని నిర్మాతలు భావిస్తు న్నారు. సాధారణ ప్రచార చిత్రాల కంటే ఇలాంటి బిహైండ్-ది-సీన్స్ డాక్యుమెంటరీలు జాతీయ స్థాయిలో సినీ ప్రేమికులను ఆకట్టుకుంటూ సినిమా మేకింగ్ ప్రమాణాలను ఉన్నత స్థాయిలో నిలబెడుతున్నాయి.రెండు సినిమాల బాట ఒకటే కావడంతో సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. పవర్ ఫుల్ మాస్ యాక్షన్ అంశాలతో -జైలర్ 2- వస్తుంటే? వైవిధ్యమైన చారిత్రక కథాంశంతో -రణబాలి- రేసులో ఉంది. మరి దసరా బరిలో ఎవరు విజేత అవుతారు? అన్నది చూడాలి.

అయితే ఈ రెండు సినిమాల ప్రభావం చాలా సినిమాలపై పడుతుంది. పండగ నేపథ్యంలో చాలా సినిమాలు రిలీజ్ అవుతున్నాయి. దీంతో థియేటర్ల పరంగా ఇబ్బంది ఎదురవుతుంది.



PENSATTA TELUGU DAILY Printed, Published, Owned by CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 ,Publishe at D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 . And Printed at Chaitanya Vaaradhi printers, Do.No 2-99 Bharanikam, Paravada Anakapalli, Visakhapatnam- 531 021. Editor: CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 , Cell: 99853 15759, RNI. No APTEL/2023/87729, E-mail:anilchinthamneni@gmail.com